# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 1, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు




## భారీ వర్ష సూచన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి..



2లో.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




# జో..జో..

వార్తా విజిట్

2 లో..




**వరంగల్ బ్యూరో , ప్రభాతవార్త :** ప్రాంతీయ సంయుక్త ఇంటర్మీడియట్ విద్యాశాఖ వరంగల్ కార్యాలయం నిద్రమత్తులో ఊగిసలాడుతుంది. అక్కడ మొత్తం ఉద్యోగస్తులు 18 మంది అందులో ఆర్జేడి ట్రైనింగ్‌లో ఉన్నారు. మిగిలిన వారందరూ ఏమి పని లేక కొందరు మొబైల్ చూస్తుండగా మరొకరు ఏకంగా తన టేబుల్ మీదనే నిద్రకు ఉపక్రమించాడు. శనివారం సాయంత్రం అర్జెడి వరంగల్ కార్యాలయానికి వార్తా దినపత్రి ప్రతినిధి వెళ్లగా అక్కడ కనిపించిన దృశ్యం అక్కడ అర్జెడ్‌తో పాటు ఒక ఏవో, ఇద్దరు సూపరింటెంట్లు, ఒక ఆడిటర్, నలుగురు సీనియర్ అసిస్టెంట్లు, నలుగురు జూనియర్ అసిస్టెంట్లు, ఒకరు జూనియర్ స్టెనో, ఇద్దరు టైపిస్టులు, ఒక అటెండర్, ఒక వాచ్మెన్ మొత్తం కలిపి 18 మంది విధుల్లో ఉన్నారు.

- నిద్రమత్తులో ఇంటర్మీడియట్ విద్యాశాఖ
- ఆర్‌జెడి ట్రైనింగ్‌లో...
- నిద్రలో మత్తులో మిగిలిన ఉద్యోగులు...
- ఇదే అదునుగా డబ్బు దండుకుంటున్న ప్రైవేట్ కాలేజీలు...
- కాలేజీలకు బదులు అకాడమీ దందా...

# అడవిలో ప్రయాణికుల కష్టాలు..!



7 లో..

- పొంగి ప్రవహిస్తున్న జలగలంచ వాగు
- అడవిలో చిక్కుకున్న ప్రయాణికులు,వాహనాలు
- వాగు వద్ద నిలిచిన పస్ర నుండి వచ్చే వాహనాలు
- మేడారం రహదారిలో విరిగిపడిన పెద్ద వృక్షం

### సహాయక చర్యలు చేపట్టిన పోలీసులు

**మేడారం, ఆగస్టు 31, ప్రభాతవార్త:** కుండపోత వర్షం కురిసినప్పుడల్లా ప్రయాణికులకు అవస్థలు తప్పడం లేదు. ఉన్నట్లుండి రెండు రోజులుగా కుండ పోతగా వర్షం కురుస్తుంది. అడవిలో బాగా కురవడంతో వాగులు, వంకలు, తోగులు పొంగి ప్రవహిస్తున్నాయి. తాడ్వాయి సమీపంలోని జలగలంచ తోగు వరద ప్రవాహంతో పొంగి ప్రవహిస్తుంది . పస్ర నుండి మంగపేట, ఏటూర్‌నాగారం మీదుగా వచ్చిన వాహనాలు వరదకు నిలిచి పోయాయి.

# హాస్టళ్లలో ఆహార నాణ్యతను పాటించాలి

ఖానాపురం, ప్రభాతవార్త

అంగన్వాడీ సెంటర్లు, ప్రభుత్వ పాఠశాలలు హాస్టళ్లలో మధ్యాహ్న భోజనాల్లో నిర్వాహకులు ఆహారనాణ్యతను పాటించాలని జిల్లా కలెక్టర్ డా.సత్యశారద అన్నారు. శనివారం మండలంలోని అశోక్‌నగర్‌లోని కస్తూర్బా(కేజీవిబీ) స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అందులో ఉన్న అంగన్వాడీ కేంద్రంతో పాటు ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.



16లో..

# ఎసిబి అధికారులకు పట్టుబడిన విద్యుత్ శాఖ అధికారి..



2లో..

**జనగామ, ప్రభాతవార్త :** జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ విద్యుత్ శాఖలో డివిజనల్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న మాలోత్ హుస్సేన్ నాయక్ 20వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు.. వివరాల్లోకి వెళితే తన భూమి నుండి వెళుతున్న 33 కెవి విద్యుత్ లైన్ను మార్చే పనికి గాను రైతు ఎల్లయ్య డిడి కట్టి సదరు పని నిమిత్తం రెండు నెలలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.

# జో..జో..

మొదటి పేజీ తరువాయి

కానీ ఏ ఒక్కరికి ఏమి పని లేదట. మరోపక్క అర్జెడి కార్యాలయానికి ఆనుకొని ఉన్న డిఐఈఓ హన్మకొండ, డిఐఈఓ వరంగల్ తాళాలు వేసి ఉన్నాయి. అదేమిటని కిందస్థాయి సిబ్బందిని అడగక ఇప్పుడేం పని ఉంటది అందుకే ఎవరు రాలేదని సెలవిచ్చారు. ప్రైవేట్ కార్పొరేట్ కాలేజీలన్నీ వరంగల్‌లోనే.. హైదరాబాద్ తర్వాత అభివృద్ధి చెందిన నగరం వరంగల్. అక్కడ అన్ని ప్రైవేట్ కాలేజీలు నెలకొల్పబడ్డాయి. ఒకే ఒక కాలేజీకిపర్మిషన్ ఉంటే దాని పేరుతో పదికాలేజీలు పెట్టి దర్జాగా వ్యాపారం చేస్తున్న కాలేజీలు ఎన్నో పుట్ట గొడుగుల్లా పుటున్టకొచ్చిన ప్రైవేట్ కాలేజీలకు వేల సంఖ్యలో విద్యార్థులు లక్షలు వెచ్చించి విద్యనభ్యసిస్తున్నారు. అదే గవర్నమెంట్ కాలేజీలో విద్యార్థుల సంఖ్య అంతంత మాత్రమే. ఇదంతా తనిఖీలు చేయాల్సి న శాఖలు నిద్రమత్తులో, మామూలు మత్తులో తేలుతున్నారు. డిఐఈఓ తనిఖీలు లేవు.. పుట్టగొడుగుల్లా వెలసిన ప్రైవేటు కాలేజీలు తనిఖీలు చేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి. తనిఖీలు చేయకుండానే పర్మిషన్ ఇస్తున్నట్టు విమర్శలు ఉన్నాయి. కాలేజీల పర్మిషన్‌కు ముందు యాజమాన్యం సమర్పించే డాక్యుమెంట్లు అన్ని తప్పులే ఉంటాయి. వాటిని చూసి చూడనట్టు మామూలు తీసుకొని పర్మిషన్ ఇస్తున్నట్లు వాదనలు ఉన్నాయి. కాలేజీ బిల్డింగ్‌కు కాలేజీ బోర్డులు ఉండవు.. వరంగల్ హనుమకొండ జిల్లా కేంద్రంలో ఎన్నో కాలేజీలకు అట్టి బిల్డింగ్లకు ఆయా కాలేజీల పేర్లకు సంబంధించిన పేరు బోర్డులు ఉండవు. లోపల మాత్రం దర్జాగా కాలేజీ క్లాసులు జరుగుతుంటాయి. అక్కడే విద్యార్థులకు వసతి బోర్డింగ్ ఉంటుంది. అదేమని పరిశీలిస్తే అట్టి బిల్డింగ్‌కు ఇలాంటి పర్మిషన్ ఉండవు కానీ అక్కడ కాలేజీ నడుస్తుంది. ఇది డిఐఈఓలు చూస్తూ ఊరుకోవడం మరి విడ్డూరం. ఇప్పటికైనా ఆయా శాఖ అధికారులు ప్రైవేట్ కాలేజీ పర్మిషన్‌లు పరిశీలించి పర్మిషన్ లేని కాలేజీలు ముగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. విద్యాసంస్థల మధ్యలో చివరి వరకు ఏ కాలేజీ ఉంటదో ఉండదో అని పలు అనుమానాలు ఉన్నాయి. మధ్యలో విద్యార్థుల భవిష్యత్తు అందకారం కాకుండా జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకొని అంటి కాయలపై దండన వేయాల్సిందిగా జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.

# జవాబుదారీగా పనిచేసే ప్రతి అధికారి ప్రజల మన్ననలు పొందుతారు..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి



జవాబుదారీగా పని చేసే ప్రతి అధికారి ప్రజల మన్ననలు పొందుతారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, అన్ని శాఖల అధికారులు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆత్మీయ పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథులుగా హజరై వెంకటేశ్వర్లు దంపతులను శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ మాట్లాడుతూ..విధుల పట్ల, నిబద్ధత, అంకిత భావం కలిగిన వ్యక్తి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అని తెలిపారు. 1989వ సంవత్సరంలో నాయబ్ తాసీల్దార్‌గా ఉద్యోగ జీవితం ప్రారంభించిన వెంకటేశ్వర్లు తాను చేపట్టిన పదవులకు వన్నె తెచ్చారని అన్నారు. పలు పదోన్నతులు పొందిన ఆయన చేపట్టిన పదువులకు వన్నె తెచ్చారని అన్నారు. నేడు అదనపు కలెక్టర్ హోదాలో పదవీ విరమణ చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. 2018నుండి 2023ఆగష్టు వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి 2023ఆగష్టు జిల్లాకు బదిలీపై వచ్చిన ఆయన వరదలు, ప్రాజెక్టులకు భూసేకరణలో ప్రజలకు విశిష్ట సేవలందించారని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా అవిరలమైన సేవలందించారని కొనియాడారు. పరిపాలనలో జిల్లాలో తనదైన ముద్రవేసుకున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పదవి విరమణ బాధకరమైనదని, విశేష అనుభవం కలిగిన అదనపు కలెక్టర్ నేటితరం ఉద్యోగులకు ఆదర్శప్రాయుడని అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..నియోజకవర్గ అభివృద్ధిలో అధికారుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. జిల్లాకె సంవత్సరాల క్రితం బదిలీపై వచ్చిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు నాటి నుండి నేటి వరకు ఎంతో అంకిత భావంతో విధులు నిర్వహించారని అన్నారు. మంచి పరిపాలనాధ్యక్షుడు రెవెన్యూ శాఖలో మంచి పట్టున్న వ్యక్తి వెంకటేశ్వర్లు పదవి విరమణ బాధాకరమైనప్పటికి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ సహజమని అన్నారు. రెవెన్యూశాఖలో సుధీర్ఘకాలం సేవలు అందించారని ఆయన సేవలు ఎంతో అమూల్యమైనవని పేర్కొన్నారు. మంచి అధికారిని జిల్లా కోల్పోతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ ఖాజా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు విజయవంతం చేయండి : బిజెపి

భీమదేవరపల్లి, ఆగష్టు 31, ప్రభాతవార్త :

భారతీయ జనతాపార్టీ సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలని జిల్లా బిజెపి కార్యదర్శి మాచర్ల కుమార్ ఆదేశించారు. శనివారం రోజున మండల బిజెపి పార్టీ అధ్యక్షుడైన పృథ్వీరాజ్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యాక్రమానికి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రముఖ లక్కిరెడ్డి తిరుమల ప్రధాన కార్యదర్శి శ్రీ రామోజీ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుమార్ మాట్లాడుతూ వచ్చే నెల 2న ప్రధాని నరేంద్ర మోడి దేశవ్యాప్తంగా సభ్యత్వ నమోదును ప్రారంభిస్తారని వచ్చే నెల మూడున రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కిషన్ రెడ్డి వచ్చే నెల 5న జిల్లా మండల స్థాయిలో అధ్యక్షుల సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభిస్తారని అన్నారు. ప్రతి బూతు నుండి 200 నుండి 300 ప్రతి బూతు నుండి 300 సభ్యత్వల వరకు నమోదు చేయాలని కార్యకర్తలకు బూత్ అధ్యక్షులకు శక్తి కేంద్ర ఇన్చార్జులకు సూచించారు. మండల జిల్లా రాష్ట్ర నాయకులు సమిష్టిగా కృషి చేస్తే సభ్యత్వం నమోదు విజయవంతం అవుతుందని పార్లవమెంటు స్థాయిలో మొదటి వయసులో ఉండాలని మనస్ఫూర్తిగా కోరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలైన అంబీర్ కవిత, అయితే సాయి, మూల రాము, పిల్లి రవీందర్, పెద్ది శివ, మేకల రాజు, బైరి సదానందం, సింగం రాజేందర్, సాయి యాదవ్, మల్లారెడ్డి, బొమ్మిశెట్టి కుమార్, అనిల్, రమేష్, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీటీసీ చల్లా ఇంద్రాసేనరెడ్డి వర్ధంతి ఏర్పాటు

### వృద్ధులకు, దివ్యాంగులకు పండ్లు పంపినీ చేసిన కాంగ్రెస్ నాయకులు

ప్రభాతవార్త, ఎల్కతుర్తి

మండలంలోని దామెర గ్రామంలో శనివారం మాజీ ఎంపీటీసీ చల్ల ఇంద్రసేనారెడ్డి 18వ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి వృద్ధులకు, దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఠాకూర్‌రాంసింగ్ పార్టీ జెండా ఆవిష్కరించి విగ్రహానికి పూలమాలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ఇంద్రసేనారెడ్డి సతిమిణి జమున ఇంద్రసేనారెడ్డి కుటుంబసమేతంగా హాజరై నివాళులుఅర్పించారు. ఈకార్యక్రమానికి కుటుంబసభ్యులైన సీనియర్ నాయకులు చల్ల రమణారెడ్డ, వనలక్ష్మితో పాటు కుటుంబసభ్యులు హాజరై నివాళులు అర్పించారు. వారితో పాటు ఎంపీటీసీ గొర్రె ఆదాం, పిల్లల నరేందర్, కడారి బాలయ్య, సాతూరిసదయ్య, గ్రామ ఉపాధ్యక్షుడు కడారి సుధీర్‌కుమార్, డీలర్‌రవి, గొర్రె కొమురయ్య, మద్దె లక్ష్మణ్, అలకుంట్ల రవి, యూత్ ఉపాధ్యక్షుడు బక్రీద్ రాజేశ్వర్‌రావు, ఎడ్ల మహేందర్‌రెడ్డి, మొదలగు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# భారీ వర్ష సూచన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి..

### కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు..

### మండల స్థాయిలో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేయాలి..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి



వాతావరణ శాఖ జిల్లాకు రెడ్ అలెర్ట్ ప్రకటించిన నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హల్లో మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్‌లు, ఎంపిడిఓలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..వాతావరణ శాఖ సూచన మేరకు రాబోయే మూడు రోజుల పాటు జిల్లాలో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిక నేపథ్యంలో జిల్లాకి రెడ్ అలెర్ట్ ప్రకటించడం జరిగిందన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అధికారులు పనిచేసే చోట కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలని అన్నారు. మండల, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూముల ఏర్పాటు చేయాలని, అత్యవసర సేవలకు స్పందించి ప్రజలకు సేవలందించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని వర్షాలు, వరదలు సంభవించినప్పుడు లోలెవల్‌కల్వర్టులు, నీరు చేరిన రహదారులు దాటకుండా రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామస్థాయిలో ప్రజలను అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. మత్స్యకారులు చేపలవేటకు వెళ్లొద్దని తెలిపారు. పశువులను మేతకు బయటకు వదలకుండా ఇంటిపట్టునే ఉంచాలని, వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు వ్యవసాయ పనులకు వెళ్లొద్దని అన్నారు. జిల్లాలోని పలిమెల, మహాముత్తారం మండలాలె లోతట్టు ప్రాంతాల్లో ఉన్నాయని, ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. రాబోయే రెండు, మూడు రోజులు చాలా కీలకమని అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. శిథిలావస్థకు చేరుకునకన ఇండ్లను గుర్తించి ప్రజలు నివాసం ఉండకుండా తరలింపు చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉంటే ఎప్పటికప్పుడు తనకు నివేదికలు అందించాలని తెలిపారు. జిల్లా, మండల స్థాయిలో అత్యవసర సమయాలలో వినియోగించుకునే విధంగా గజీత గాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. జిల్లా స్థాయిలో 24గంటలు పనిచేయు విధంగా కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు ఏదేని అత్యవసర సేవలకు 9030632608, 18004251123కంట్రోల్ రూం నంబర్లకు కాల్ చేయాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీ సిఈఓ విజయలక్ష్మి, ఆర్డీఓ మంగిలాల్, అన్ని మండలాల ప్రత్యేకాధికారులు, తహశీల్దార్‌లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఏసిబి అధికారులకు పట్టుబడిన విద్యుత్ శాఖ అధికారి

మొదటి పేజీ తరువాయి



పని పూర్తి చేయాలంటే తనకు రూ. 20 వేలు ఇవ్వాలని డిఈ ఇబ్బంది పెట్టడంతో బాధిత రైతు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు రైతు ఎల్లయ్య నుండి రూ. 20 వేల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

## పాగి వెంకన్నకు గద్దర్ అవార్డు

ఖమ్మం కల్చరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త:

ప్రజా యుద్ధనౌక గద్దర్ ఆవార్డును ఖమ్మంకి చెందిన ప్రజా గాయకుడు పాగి వెంకన్న అందుకున్నారు. గిద్దె గళం వారి ఆధ్వర్యంలో తొర్రూర్‌లో ఈ ఆవార్డుల ప్రదానోత్సవం జరిగింది. అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజలతో మమేకమైన గద్దర్ అన్న ఆశయ సాధనలో అడుగులేస్తున్న పాగి వెంకన్నకు గద్దర్ ఆవార్డు లభించడం పట్ల ఖమ్మం కళాకారులు శనివారం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్శిటి చైర్మన్ ప్రొఫెసర్ ఖాసిం, పృద్విరాజ్, దరువు అంజన్న, ప్రముఖ రచయిత బుర్ర సతీష్, నిర్వాహకులు గిద్దె రాంనర్సయ్య, కవులు, కళాకారులు గాయకుల మధ్య ఈ ఆవార్డు తీసుకున్నారు. 25ఏళ్ల పాటల ప్రస్థానంలో తనకు గద్దర్ ఆవార్డు లభించడం సంతోషంగా ఉందన్నారు.

# ఇరువురి దొంగల అరెస్ట్..

## - రూ.17.50లక్షల విలువైన బంగారం
## - రూ.1.27లక్షల విలువైన వెండి
## - రూ.3.79లక్షల నగదు
## - స్కోడా కారు స్వాధీనం
## - డీసీపీ రాజమహేంద్రనాయక్



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రాత్రి, పగలు సమయాల్లో దొంగతనాలకు పాల్పడే ఇరువురు దొంగలను అరెస్టుచేసినట్లు డీసీపీ రాజమహేంద్రనాయక్ తెలిపారు. శనివారం ఇరువురు నిందితుల వివరాలను డీసీపీ రాజమహేంద్రనాయక్ ఏసీపీ పార్థసారథి, సీఐ దామోదర్‌రెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. డీసీపీ తెలియచేసిన వివరాల మేరకు... హన్మకొండ రెవెన్యూ కాలనీ (ప్రస్తుతం కాజీపేట -బాపూజీనగర్) నివాసం ఉండే బంగారి నరేష్‌కుమార్ (33), వరంగల్ ఏనుమాముల మార్కెట్‌లోని ఎల్‌బి నగర్‌కు చెందిన మహమ్మద్ ఆసిఫ్ పాషా (35)లు ఇద్దరు వరంగల్‌లో నివాసం ఉండేవారని, ఇందులో బంగారి నరేష్‌కుమార్ హోటల్ వ్యాపారం చేసేవాడని, ఆసిఫ్‌పాషా టైలరింగ్ పనిచేసేవాడని తెలిపారు. నరేష్‌కుమార్ గోవాలో హోటల్ బిజినెస్ చేసేవాడని, అతడి కుమారుడు అనారోగ్య సమస్యతో ఆపరేషన్‌కోసం డబ్బులు ఖర్చుకాగా, గోవాలో హోటల్ బిజినెస్‌కూడా నష్టం వచ్చి అప్పులు ఎక్కువ కావడంతో వరంగల్‌కు వచ్చి ఉంటున్నట్లు తెలిపారు. అలాగే వరంగల్ ఏనుమాముల ప్రాంతానికి చెందిన మహమ్మద్ ఆసిఫ్‌పాషా ఎలియాస్ అయాన్ నరేష్‌కు పరిచయమైనట్లు తెలిపారు. అసిఫ్ టైలరింగ్ పని చేసేవాడని బ్యాంక్ రుణాలు తీసుకొని ఎక్కువ అప్పులు చేశాడని, ఇరువురు కూడా చేసే పనుల వలన డబ్బులుసరిపోకపోవడంతో సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలను ఎంచుకున్నట్లు నిర్ణయించుకుని జనగామ, నర్సంపేట, కెయూసీ, భూపాలపల్లి, తొర్రూరు, సుబేదారి, వర్ధన్నపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో రాత్రి, పగలు సమయాలలో ఎవరూ ఇండ్లలో లేని ఇళ్లను దొంగతనాలకు పాల్పడేవారని తెలిపారు. తరువాత దొంగతనం చేద్దామని జనగామకు రాగా డీసీపీ ఆదేశాల మేరకు ఏసీపీ పార్థసారథి పర్యవేక్షణలో సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్‌ఐలు భరత్, చెన్నకేశవులు సిబ్బందితో కలిసి యశ్వంతాపూర్‌లోని రేణుకా ఎల్లమ్మ గుడివద్ద శనివారం వాహనాలు తనిఖీ చేస్తుండగా నిందితులు ఇద్దరు స్కోడా కారులో వస్తుండగా పోలీసులను చూసి వారు కారుతోపాటు పారిపోతుండగా నిందితులను పట్టుకుని వారినుంచి బంగారం, వెండి, డబ్బులతోపాటు స్కోడా కారును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కాగా, నిందితులలో ఒకరైనా ఆసిఫ్ పాషా కారు స్టార్ట్‌చేసి అందులో కూర్చొని ఎవరైనా వస్తున్నారా అని గమనిస్తుండేవాడని, మరొక నిందితుడు నరేష్‌కుమార్ లోపలికి వెళ్లి దొంగతనం చేస్తాడని ఏమైనా అనుమానం వస్తే వాట్సప్‌కాల్ ద్వారా తెలియచేసేవాడని తెలిపారన్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన జనగామ సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్‌ఐ భరత్, ఎస్‌ఐ చెన్నకేశవులు, సీసీఎస్ సీఐ, సిబ్బంది, ఏఎస్‌ఐ జి.శంకర్, కానిస్టేబుళ్లు టి.రామన్న, బి.రామకృష్ణ, కె.అనిల్‌కుమార్, ఐ.సురేష్‌కుమార్, ఏఎఐ సల్మాన్‌పాషా లను సీపీ అభినందించినట్లు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## ఉరివేసుకొని ఒకరు మృతి..

చిట్యాల, ఆగస్టు 31, ప్రభాతవార్త

మతిస్థిమితం కల్పోయి మండలకేంద్ర శివారు వెంకట్రావుపల్లి(సి)కి చెందిన బండి శ్రీనివాస్(32) ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..వెంకట్రావుపల్లి(సి)కి చెందిన బండి శ్రీనివాస్ గత కొంతకాలంగా మతిస్థిమితం కోల్పోయి ప్రవర్తిస్తున్నట్లు చెప్పారు. ఈక్రమంలో శుక్రవారం రాత్రి లెట్రిన్‌లో తన లుంగీతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు చెప్పారు. అతడిని కాపాడేందుకు కిందికి దింపేసి చూడగా అప్పటికే మృతి చెందినట్లు మృతుడి తల్లి విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

# ప్రతి ఉద్యోగికి పదవీవిరమణ తప్పనిసరి

నల్లబెల్లి, ఆగస్టు 31,ప్రభాతవార్త

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని ఎంపిడిఓ



నర్సింహమూర్తి పేర్కొన్నారు. మండలంలోని రంగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోతుకూరి శ్రీనివాసరావు శనివారం పదవీవిరమణ పొందారు. ఈ పదవివిరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీవిరమణ తప్పనిసరి అని తాను ఉద్యోగిగా ఉండి తన ఉద్యోగానికి అనుగుణంగా కర్తవ్య నిర్వాహణ నిర్వహిస్తే సమాజంలో గుర్తింప బడుతారని ఆయన గుర్తు చేశారు. ఉద్యోగికి ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ఎలాంటి ఇబ్బందులకు తలొగ్గకుండా కర్తవ్యాన్ని పరమావదిగా నిర్వహిస్తే ఆ పదవి సార్ధకంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు దంపతులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కే.శ్రీనివాస్, మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ, డిసిఇబి కార్యదర్శి గాదె కృష్ణమూర్తి, దుగ్గొండి, సంగెం మండలాల ఎంఎన్‌ఓలు వెంకటేశ్వర్లు, నర్సింహాచార్యులు, టిఎస్‌యుటిఎఫ్ జిల్లా బాధ్యులు రావూఫ్, పిఆర్‌టియు మండల అధ్యక్షులు నకిరెడ్డి మహేందర్, డిటిఎఫ్ మండల అధ్యక్షుడు రఘువీర్, వివిధ సంఘాల నాయకులు, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగంలో చేరిన చోటే పదవీవిరమణ

చెన్నారావుపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త

తొలిసారిగా ఉద్యోగంలో చేరిన చోటే ఓ వ్యక్తి అక్కడే వివరకు పదవీవిరమణ పొందిన యాదృచ్ఛిక సంఘటన చెన్నారావుపేట మండలంలో శనివారం నెలకొంది. నర్సంపేట పట్టణానికి చెందిన మద్ది కుమారస్వామి 1987లో చెన్నారావుపేట మండల పరిషత్ కార్యాలయంలో అటెండర్‌గా ఉద్యోగంలో చేరాడు. నాటి నుండి నేటి వరకు ఏకంగా 36 సంవత్సరాలు ఒకే చోట విధులు నిర్వహించారు. కాగా పదవీ కాలం పూర్తి కావడంతో స్థానిక మండల పరిషత్ కార్యాయలంలో పదవీవిరమణ చేశారు. కుమారస్వామి దంపతులకు ఘన సన్మానం....కాగా అటెండర్‌గా పదవీవిరమణ పొందిన కుమారస్వామి స్వరూపరాణి దంపతులను మండల పరిషత్ కార్యాలయంలో పూలమాల వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎంపిడిఓ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ సన్మాన కార్యక్రమానికి నర్సంపేట ట్రెజరీ కార్యాలయం నుండి ఏపీఓ, ఎస్టీఓ ఇతర సిబ్బంది తరలివచ్చి పదవీ విరమణ పొందిన కుమారస్వామిని సన్మానించి వీడ్కోలు



పలికారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీలు, పదోన్నతులు, పదవీవిరమణ తప్పదన్నారు. అలాంటిది ఒకేచోట ఇన్ని సంవత్సరాలు పనిచేయడం ఆయన యొక్క మంచితనానికి, అంకిత భావానికి నిదర్శనమన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బంది, ఉపాధిహామి సిబ్బంది తదితరులు సన్మానించారు.

# రోడ్డు పక్కకు ఒరిగిన బస్సు... తప్పిన ప్రమాదం

చెన్నారావుపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త

ఆర్టీసి బస్సు రోడ్డు పక్కకు ఒరగడంతో పెను ప్రమాదం తప్పిన సంఘటన మండలంలోని జోజిపేట గ్రామ సమీపంలో శనివారం నెలకొంది. నర్సంపేట డిపో నుండి నిత్యం ఆర్టీసి బస్సు చెన్నారావుపేట- జోజిపేటనారాయణతండా, తిమ్మరాయినిపహాడ్, పాపయ్యపేటమీదుగా బోజర్వుకు వెళ్లి వస్తుంటుంది. రోజుమాదిరిగానే బోజర్వు నుంచి నర్సంపేటకు వస్తుందని స్థానికులు తెలిపారు.



### -తప్పిన ప్రమాదం....

కాగా తిమ్మరాయినిపహాడ్ దాటి జోజిపేట గ్రామ సమీపంలోకి రాగానే ఒక్కసారిగా బస్సు రోడ్డు పక్కకు పోయిందన్నారు. కాగా భారీ వర్షంతో రోడ్డుపై చెట్లు విరిగిపడ్డాయన్నారు. వాటిని తప్పించే క్రమంలో ప్రమాదవశాత్తు బస్సు రోడ్డు క్రిందికి పోయిందన్నారు. కాగా ఆర్టీసి డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు. కాగా ఈ మార్గంలో రహదారి ఇరుకుగా ఉండటం రోడ్డు పనుల చోట్ల ధ్వంసమై ఉందని ప్రయాణికులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. కాగా విషయం తెలుసుకున్న చెన్నారావుపేట పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నారు. జీవిస్టీ యంత్రం సహాయంతో తిరిగి బస్సును రోడ్డుపైకి తీసుకొచ్చారు. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకోగా రాకపోకలు తిరిగి యదావిధిగా కొనసాగాయి.

# విద్యార్థులు స్వచ్ఛమైన నీరు త్రాగాలి

దుగ్గొండి, ఆగస్టు 31, ప్రభాతవార్త

ఈ వర్షాకాలంలో విద్యార్థులు కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దని వెంకటాపురం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఏడాకుల ఉమామహేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని లక్కవ రారిపల్లి ఎంపిపిఎస్



పాఠశాల విద్యార్థులకు వాటర్ ప్యూరిఫైర్ పరీక్ష ప్యాడ్‌లను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు స్వచ్ఛమైన నీరు త్రాగి ఆరోగ్యాలను రక్షించుకోవాలన్నారు. నిరుపేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలను కాపాడుకొని సంఖ్యను పెంచే విధంగా చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య మధ్యాహ్నభోజనం, పాఠ్యపుస్తకాలు, రవాణా సౌకర్యం, ఉపకార వేతనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. అనంతరం ఏడాకుల ఉమామహేశ్వర్‌రెడ్డి వాటర్ ప్యూరిఫైర్, పరీక్షల ప్యాడ్‌లను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీవిద్య, ఉపాధ్యాయులు సోమ సాంబయ్య, మాజీ ఎంపిటిసి కొల్లూరి విజయమోహన్‌రావు, కక్కెర్ల సాంబయ్యగౌడ్, ఏరుకొండ సాంబయ్యగౌడ్, కొనుకటి రాజ్‌కుమార్, గొర్కటి రఘపతి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించకపోతే అధికారులపై చర్యలు తప్పవు

ఖానాపురం, ఆగస్టు 31, ప్రభాతవార్త

అధికారులు సమయ పాలన పాటించకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరించినట్లయితే వారిపై చర్యలు తప్పవని జడ్పీసీఈవో రామ్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎంపిడిఓ కార్యాలయాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ భారతి సూపరిండెంట్ వెంకటేశ్వర్‌రెడ్డి సీనియర్ అసిస్టెంట్ పృద్విరాజ్, అటెండర్ చంద్రమౌళిలకు సమయానికి విధులకు హాజరుకానందున ఒక్క రోజు గైర్హాజరు కింద జీతం కట్ చేయడం జరుగుతుందని అన్నారు.

# కండీషన్‌లతో కల్పిస్తున్న పదోన్నతులపై విచారణ జరిపించాలి

**-నష్టపోయిన బిసీ, ఓసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి**

**-కాటారంలో ఛలో విద్యుత్ సౌధ గోడ ప్రతుల ఆవిష్కరణ**



*కాటారం, ఆగష్టు 31, ప్రభాతవార్త*

విద్యుత్ సంస్థల్లో కండిషన్‌లతో కల్పిస్తున్న పదోన్నతులపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హైకోర్టు సిట్టింగ్ జడ్జీ లేదా జూడిషియల్ కమీషన్‌చే విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈమేరకు కాటారం మండలకేంద్రంలోని విద్యుత్ శాఖ ఏడిఈ కార్యాలయంలో శనివారం సిబ్బంది సెప్టెంబర్ 4న ఛలో విద్యుత్ సౌధ గోడప్రతులను ఆవిష్కరింపజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..విద్యుత్ సంస్థలో కల్పించిన పదోన్నతులను తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇది వరకు ఉన్న ఉత్తర్వుల పునసమీక్షించి నష్టపోయిన బిసీ, ఓసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలన్నారు. విద్యుత్ సంస్థల్లో అన్ని కేడర్లలో నేరుగా నియమించబడుతున్న ఉద్యోగుల సీనీయారిటీలను మెరిట్ ఆధారంగా సర్వీస్ రెగ్యులేషన్ 26(ఎ)పార్ట్-ıı, తెలంగాణ స్టేట్ సబ్-ఆర్డినేట్ రూల్స్ 33(బి) అండ్ 36(ఐ), హైకోర్టు, సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు ప్రకటించాలన్నారు. విద్యుత్ సంస్థల్లో అన్ని కేడర్ల తుది సీనియారిటీలను జేఎల్ఎం స్థాయి నుండి ఛీఫ్ ఇంజనీర్ స్థాయి వరకు వెంటనే ప్రకటించాలన్నారు. విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు ఏపియస్ఈబి రూల్స్‌ను వర్తింజేసి అర్హత ఆధారంగా పదోన్నతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ కాటారం ఏడిఈ నాగరాజు, కాటారం ఏఈఈ మేఘానథ్, లైన్ ఇన్స్‌పెక్టర్ కిరణ్ కాంత్, లైనెమెన్ బాలాజీ, శ్రీనివాస్, ఏఎల్ఎం శ్రీకాంత్, ఆర్టిజన్ చందుతో పాటు తదితరులు పాల్గొన్నారు.




## దోమల నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**-ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**-కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ ఎం.మౌనిక**

*కాటారం, ఆగష్టు 31, ప్రభాతవార్త*



సీజనల్ వ్యాధులు భారిన పడకుండా ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ ఎం.మౌనిక అన్నారు. దోమల నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దోమలు పుట్టకుండా, కుట్టకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. తద్వారా సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉండదని అన్నారు. పరిసరాలు, తినే ఆహారం సరిగ్గా లేనప్పుడే వ్యాధులు ధరి చేరుతాయని, కావున ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. శనివారం కాటారం పిహెచ్‌సీ పరిధిలోని రేగులగూడెంలో వైద్యాధికారిణీ డాక్టర్ ఎం.మౌనిక ఆదేశాల మేరకు ఉచిత వైద్య ఆరోగ్య శిభిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, తీసుకోవడంలో జాగ్రత్త చర్యల గూర్చి సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ వందన, హెల్త్ సూపర్‌వైజర్ సరళ, ఏఎన్ఎం పి.రజిత, ఆశాలు జ్యోతి, లక్ష్మీ, సరిత తదితరులు ఉన్నారు.

## కులం పేరుతో దూషిస్తే చర్యలు తప్పవు

**-చిట్యాల ఎస్సై శ్రావణ్ కుమార్**

*చిట్యాల, ఆగష్టు 31, ప్రభాతవార్త*



షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారిని కులం పేరుతో దూషిస్తే చర్యలు తప్పవని చిట్యాల ఎస్సై శ్రావణ్ కుమార్ అన్నారు. పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని జడల్‌పేట గ్రామశజవారు గాంధీనగర్‌లో అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్థులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కు కల్పించిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నివేషణ స్థలాలు, పక్కా గృహాల మంజూరి కోసం ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని ఆర్ఐ రాజు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయానికి సర్వ సిద్ధం..!

**-వడివడిగా పనులు చేపిస్తున్న అధికారులు**

**-పనుల పరిశీలనలో నిమగ్నమైన అధికారులు**

*కాటారం, ఆగష్టు 31, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని వైటీసీ కేంద్రంలోని గదులల్లో సబ్ కలెక్టర్ కార్యాలయానికి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ కేటాయించారు. కాగా అట్టి కార్యాలయం ప్రారంభానికి అధికారులు దగ్గరుండి వడివడిగా పనులు చేపిస్తూ ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తున్నారు. శనివారం కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు ట్రైబల్ డిఈ, ఏఈలతో కలిసి పనులను పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయానికి సర్వసిద్ధం అన్నట్లుగా పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కార్యాలయం ఆవరణలో పిచ్చి మొక్కలు, గడ్డిని, చెత్తచెదారాన్ని గ్రామ పంచాయతీ సిబ్బందిచే తొలగింపజేపించారు. కార్యాలయంలో ఫర్నీచర్ ఏర్పాట్లను చేశారు. అదేవిధంగా గోడలకు సున్నాలు, ఎలక్ట్రీకల్ పనులు, ఫ్యాన్‌లు, లైటింగ్స్, ప్లంబింగ్ పనులు, వాటర్ ట్యాంక్ కనెక్షన్‌ల పనులు జరుగుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కాటారం పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీర్ ఖాన్, ఇతర శాఖల సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## బదిలీ ప్రిన్సిపాల్‌కు సన్మానం

*చిట్యాల, ఆగష్టు 31, ప్రభాతవార్త*



చిట్యాల ప్రభుత్వ జూనియర్ కళశ్యాలలో ప్రిన్సిపాల్‌గా సుదీర్ఘకాలం పాటు పనిచేసి బదిలీపై వెళుతున్న ప్రిన్సిపాల్ శరధృతుని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీ కృష్ణ శాలువాలతో ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధితో పాటు, నూరుశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రిన్సిపాల్ కృషి చేశారని, ఆమె సేవలను కొనియాడారు. అనంతరం ప్రిన్సిపాల్‌గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీదేవికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కళశాల సిబ్బంది, పాత్రికేయులు గుర్రం రామచంద్ర, కటుకూరి మొగిలి పాల్గొన్నారు.

## మంతెన రామక్కకు రూ.1లక్ష85వేల ఎల్‌ఓసి అందజేత

**-మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపిన రామక్క కుటుంబీకులు**

*కాటారం, ఆగష్టు 31, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సిఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం చింతకాని గ్రామానికి చెందిన మంతెన రామక్కకి రూ.1లక్ష85వేల ఎల్‌ఓసిని మంజూరు చేసి ఇప్పించారు. మంతెన రామక్క గుండె సమస్యకి సంబంధించి నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహయం కోసం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకి తెలుపగా వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1లక్ష85వేలను మంజూరు చేపించి మంత్రి శ్రీధర్‌బాబు ఆసుపత్రి సహయకులు శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈసందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు రామక్క కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## తహశీల్దార్ కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు

*మల్హర్‌రావు, ఆగష్టు 31, ప్రభాతవార్త*



మండల వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మానేరు పరివాహక ప్రాంత, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దారన రవికుమార్ తెలిపారు. రానున్న మూడు రోజుల పాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో ప్రజలు లోతట్టు ప్రాంతాలకు వెళ్లకూడదని, పశువుల కాపర్లు పశువులను మేతకై అడవులకు వెళ్లకూడదని తెలియజేశారు. భారీ వర్షాల హెచ్చరికతో తాడిచర్ల తహశీల్దార్ కార్యాలయంలో అత్యవసర సేవలకై కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు ఆపద సమయంలో 7995088372 నెంబర్‌కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని తహశీల్దార్ తెలిపారు.

## మార్కెట్‌లో ఉన్న భవనాన్ని పరిశీలించిన నర్సంపేట ఎమ్మెల్యే

*నర్సంపేట, ఆగష్టు 31, ప్రభాతవార్త*



పట్టంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఉన్న భవనాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శనివారం పరిశీలించారు. మండల రెవిన్యూ కార్యాలయం శిథిలావస్థలో ఉన్న కారణంగా నర్సంపేట మండల రెవెన్యూ(తహసీల్దార్ కార్యాలయం) కార్యాలయాన్ని వ్యవసాయ మార్కెట్లో ఉన్న భవనంలోకి మార్చడానికి రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను మార్కెట్ కార్యాలయానికి ఆహ్వానించి సన్మానించారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీఇనవాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి డైరెక్టర్స్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎలక్టరోల్ వార్డుల విభజన పూర్తి చేయాలి

**-జడ్పీసీఈవో ఇంచార్జి డీపీవో రామ్‌రెడ్డి**

*నల్లబెల్లి, ఆగష్టు 31, ప్రభాతవార్త*

మండలంలోని ఎంపిడివో కార్యాలయంలో జరగభోవు రెండో సాధారణ ఎన్నికల్లో భాగంగా ఎలక్టరోల్ వార్డుల వారిగా మ్యాపింగ్ చేయు ప్రక్రియను జడ్పీసీఈవో ఇంచార్జి డీపీవో రామ్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పంచాయతీ ఆపరేటర్ రఘువరన్‌ను వార్డుల శిజన మ్యాపింగ్ చేయు ప్రక్రియను ఈరోజు ఎన్ని గ్రామాలలో మాయపింగ్ చేశారు అని అడిగారు. వార్డుల విభజన ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం ప్రజాపాలన ద్వారా పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో నరసింహమూర్తి, ఎంపివో పసరగొండ రవి, సీనియర్ అసిస్టెంట్ శారదా, టైపిస్ట్ గంగాధర్, పంచాయతీ కార్యదర్శులు సుధాకర్, ధర్మేందర్, శాంత, రజిత, సరస్వతి, మౌనిక, అఖిల, పంచాయతీ ఆపరేటర్లు రఘువరన్, రజినీకాంత్, అఫ్రోజ్‌లు పాల్గొన్నారు.

# పోలీస్ నిబంధనలు పాటిస్తూ భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రులు నిర్వహించుకోవాలి: సీపీ

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:
పోలీసులు సూచించిన నిబంధనలను పాటిస్తూ భక్తి శ్రద్ధలతో గణేష్ నవరాత్రులను జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝా అన్నారు. రాబోయే వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ట్రైసిటీ పరిధిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను ఏర్పాటు చేయడంలో నిర్వాహకులు సన్నద్ధం అవుతుండడంతో సెంట్రల్ జోన్ పరిధిలో గణేష్ మండపాలు ఏర్పాటు చేసి నవరాత్రులు నిర్వహించే నిర్వాహకులతో వరంగల్ పోలీస్ కమీషనర్ శనివారం కమీషనరేట్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముందుగా గణేష్ నవరాత్రి నిర్వాహకులు పాటించాల్సిన నిబంధనలపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అదనపు డీసీపీ రవి, ఏసీపీలు జితేందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, తిరుమల్, నందిరాంనాయక్‌తో పాటు స్పెషల్ బ్రాంచ్, స్థానిక ఇన్స్‌స్పెక్టర్ పాల్గొన్నారు.







## సీఎం రేవంత్‌ను కలిసిన నాయిని రాజేందర్‌రెడ్డి

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:



అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల పట్ల ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తన నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరారు. కాళోజి కళాక్షేత్రం, నయీమ్‌నగర్‌బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతిని ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ వాస్తవ్యులు డాక్టర్ తిరుణహరి శేషు, ప్రభుత్వ పనితీరు, విధివిధానాల రూపకల్పనతో ఉప ముఖ్య అంశాలపై 34 ఆర్టికల్స్‌తో రాసిన "కృషి వలుదు" పుస్తకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందించారు.

## నేటి పెన్షన్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయాలి

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:



నేటి పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో జేఏసీ నిరసన ప్రదర్శనలను విజయవంతంగా నిర్వహించాలని టిజిఇజెఎసిలోని అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, నాల్గవ తరగతి ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యోగులు పెద్ద ఎత్తున జేఏసీ చేపట్టి కార్యక్రమంలో పాల్గొని జేఏసీ నేతలు పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లోని టీజీవోస్ భవనంలో జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల, నాల్గవ తరగతి ఉద్యోగ సంఘాలు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సంఘాల బాధ్యులతో తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యోగ ఉపాధ్యాయ లెచ్చరర్స్, పెన్షనర్స్, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సంఘాల నేతలు, టిఎన్‌జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నామనేని జగన్‌మోహన్‌రావు, పిఆర్‌టియు అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, జిల్లా అధికారుల సంఘం అధ్యక్షులు ఆకవరపు శ్రీనివాస్‌కుమార్, శ్రీహరి, రవీందర్, పెండెం రాజు పాల్గొన్నారు.

## పోలీస్ నిబంధనలు పాటిస్తూ భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రులు జరుపుకుందాం

పర్వతగిరి, ఆగస్టు 31, ప్రభాతవార్త
రాబోవు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ట్రై సిటీ పరిధిలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలను ఏర్పాటు చేయడంలో నిర్వాహకులు సన్నద్ధం అవుతుండడంతో సెంట్రల్ జోన్ పరిధిలో గణేష్ మండపాలు ఏర్పాటు చేసి నవ రాత్రులు నిర్వహించే నిర్వాహకులతో వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం కమిషనరేట్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ముందుగా గణేష్ నవరాత్రి నిర్వాహకులు పాటించాల్సిన నిబంధనలపై పోలీస్ అధికారులు పలు సూచనలు చేశారు.అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా ముందుగా పోలీసుల అనుమతి పొందాల్సి ఉంటుందని గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసులు ఇందుకోసం ముందుగా నిర్వాహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్ సైట్ ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదు చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి,దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారని తెలిపారు. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు.

## శాయంపేటలో చివరి శ్రావణమాసం ప్రత్యేకపూజలు

శాయంపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త
మత్స్యగిరిస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి, గిద్దెలమాసి సురేష్ ఆధ్వర్యంలో పత్తిపాక గ్రామభజన మండలి తిరుమల తిరుపతి దేవస్థానం ఆదేశాల మేరకు చివరి శ్రావణమాసం సందర్భంగా మండలంలోని గ్రామాలు తిరుగుతూ మండల కేంద్రంలో సంకీర్తన చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు వాడవాడలా దీపారాధనలతో భవన మండలి సభ్యులకుస్వాగతం పలికారు. భజన మండలి జిల్లా అధ్యక్షులు మాందాటి రాజు, మండల కోశాధికారి తడక సదానందంగౌడ్, నీల రంగారెడ్డి, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర వస్తువుల ధరలు నియంత్రించడంలో కేంద్రం విఫలం

**-2న ధరలను నియంత్రించాలని హనుమకొండలో సిపిఐ ధర్నా**

**-సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి**

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:
నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. శనివారం కాజీపేటలో మాలోతు శంకర్‌నాయక్ అధ్యక్షతన జరిగిన పార్టీ మండల సమితి సమావేశంలో కర్రె బిక్షపతి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి 2014 ఎన్నికల మేనిఫెస్టోలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే 100 రోజులలో నిత్యవసర ధరలు ఉంచుతామని చెప్పారని, కానీ గడిచిన పదేళ్లుగా అవకాశాన్ని అంటేవిధంగా ధరలు పెరిగి చుక్కల్ని చూపుతున్నాయన్నారు. మధ్య దళారుల రేట్లను ఇష్టం ఉన్నంత మేకు పెంచుతూ పోతూ నిత్యవసర వస్తువులను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు పెట్రోల్ రూ.74 గ్యాస్, డీజిల్ రూ.56లోపు ఉంది. వెంట నూనె ధరలు అందుబాటులో ఉండేవని కానీ కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు అనుకూలంగా లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇచ్చి పేదలపై భారం మోపారని అన్నారు. రేషన్ కార్డులు అందక పెరిగిన జనాభా కనుగుణంగా ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వకపోవడం వల్ల పేదలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ధరల పెరుగులపై సెప్టెంబర్ 2న సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు హనుమకొండలోని అంబేద్కర్ కూడలి వద్ద సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలోన నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు హాజరు కానున్నారని తెలిపారు. హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే ఈ నిరసన ధర్నాకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, మండల కార్యదర్శి మునిగాల బిక్షపతి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రాసమల్ల దీన, కొట్టెపాక రవి, కొట్టె వెంకటేష్, నాయకులు మంద సుమన్, స్వరూప మనమ్మ, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.




## టిజిఎస్ఆర్‌టిసి సెక్యూరిటీ హెడ్ గార్డ్ డి.సత్తయ్యను ఘనంగా సత్కరించిన ఆర్టీసి రీజినల్ మేనేజర్

ప్రభాతవార్త- బాలసముద్రం:



ఆర్టీసి వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో సెక్యూరిటీ హెడ్ గార్డ్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన డి.సత్తయ్యను రీజినల్ మేనేజర్ కార్యాలయ సిబ్బందితో పాటు సెక్యూరిటీ విభాగ సిబ్బంది ఘనంగా శాలువాలు బొకేలతో సత్కరించారు. డి.సత్తయ్య సుమారు ఆర్టీసిలో 36 సంవత్సరాలు పనిచేశారు. మొట్టమొదట 1988లో సెక్యూరిటీ గార్డుగా రిక్రూట్మెంట్ అయి కొత్తగూడెంలో మొదట పనిచేశారు. ఆ తదనంతరం కరీంనగర్, వరంగల్ టూ డిపో జెడ్ఎస్‌టి వరంగల్, భీమగల్ వరంగల్ వన్‌డిపో, పరకాల డిపో, హనుమకొండ డిపోతో పాటు చివరిగా వరంగల్ రీజినల్ కార్యాలయంలో సెక్యూరిటీ హెడ్ గార్డుగా నేడు పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగాన్ని పురస్కరించుకొని రీజినల్ మేనేజర్ టి.విజయభాను మాట్లాడుతూ సెక్యూరిటీ విభాగంలో ఎటువంటి పక్షపాత ధోరణి లేకుండ నిక్కిచ్చిగా పనిచేసే మంచి పేరు తెచ్చుకున్న డి.సత్తయ్యను అభినందిస్తూ సత్తయ్యను ఆదర్శంగా తీసుకోవాలని సెక్యూరిటీ సిబ్బంది కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జోన్ సెక్యూరిటీ డీఎస్పీ బావ్‌రావు, డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఆపరేషన్స్ భానుకిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ మెకానికల్ మాధవరావు, ఏవో రవీందర్, పీవో ఆఫీస్ సూపరిండెంట్ వీరన్న, ఆర్ఎంఆఫీస్, డివిఎన్ ఆఫీస్ స్టాఫ్, స్క్వాడ్, ఇంచార్జి లింగారెడ్డిలతో పాటు రీజినల్ వ్యాప్తంగా తొమ్మిది డిపోల నుండి సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:
రానున్న రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు కురియనున్న నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. శనివారం జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో వర్ష ప్రభావంతో తీసుకోవాల్సిన చర్యలపై టెలీ కాన్ఫరెన్స్‌ను జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భారీ వర్షాలు కురియనున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేస్తూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వర్ష ప్రభావ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. తహసీల్దార్



కార్యాలయాల్లో జూనియర్ అసిస్టెంట్‌ను ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాలలో వర్ష ప్రభావాన్ని ఎప్పటికప్పుడు తెలియజేసేందుకు నియమించాలన్నారు. కల్వర్టులు, లోలెవల్ కాజ్‌వులు ఉన్నచోట్ల సిబ్బంది ఒకరిని నియమించి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి వాటిల్లో నివసిస్తున్న వారిని ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా వేరే చోటికి తరలించాలని సూచించారు. పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ చేసి ప్రజలకు అందించాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్‌లో 24గంటల పటు పనిచేసేవిధంగా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉన్నతాధికారులతో పాటు, రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నరకానికి రహదారులు శ్రీనగర్ కొడిశలకుంట రోడ్లు

**శిథిలమైన రోడ్లుగా మారిన శ్రీనగర్**
**గుర్తూరు తండాకు వెళ్లే రోడ్లు**
**లోతైన బొందలతో వాహనాలు వెళ్లలేని దుస్థితి**
**బీటీ రోడ్డు ఏర్పాటుకు రూ. 15 కోట్లు మంజూరు**
**బీటీ రోడ్డు పనులు ప్రారంభించని కాంట్రాక్టర్ ?**



**ములుగు, ఆగస్టు 31, ప్రభాతవార్త:** ములుగు మండలంలోని శ్రీనగర్ నుండి కొడిశల కుంటకు వెళ్లే ప్రధాన రోడ్డు పూర్తిస్థాయిలో ధ్వంసమై నరక కూపంగా మారింది. ఈ రహదారి గుండా ప్రయాణించే వాహన చోదకులకు చుక్కలు కనిపిస్తున్నాయి. ఏ క్షణాన ప్రమాదం జరుగుతుందో ఎవరి ప్రాణాలు పోతాయోనని ఆయా గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇలాంటి దుస్థితి గత కొన్నేళ్లుగా ఉన్నప్పటికీ పాలకులు గాని, అధికారులు గాని పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మల్లంపల్లి శ్రీనగర్ నుండి కొడిశలకుంట తండా వరకు సుమారు 12 కిలో మీటర్ల దూరం మట్టి లారీల కారణంగా రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. గుర్తూరు తండా, కొడిశల కుంట ప్రాంతాలలో సిమెంట్ తయారీకి కావాల్సిన ముడి సరుకు ఉండటంతో మైనింగ్ క్వారీలు ఉన్నాయి. ఈ క్వారీల నుండి మట్టిని తరలించేందుకు ప్రతి రోజు వందల సంఖ్యలో టిప్పర్ల లో వెళ్తుంటాయి. ఓవర్ లోడ్‌తో మట్టిని లారీలు తరలించడంతో రోడ్డు పై అనేక చోట్ల లోతైన గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరిగేందుకు అవకాశాలు ఉన్నాయి. ఓవర్ లోడ్‌తో లారీలు మట్టిని తరలిస్తుండగా రోడ్డు ధ్వంసమైంది. శ్రీనగర్ నుండి కొడిశల కుంట వరకు 12 కిలో మీటర్ల దూరం రోడ్డు ధ్వంసమై ప్రయాణ యోగ్యంగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురువుతున్నారు. పన్నెండు కిలోమీటర్ల రోడ్డు బీటీ రోడ్డు మరమ్మతులు చేపట్టేందుకు సుమారు 15 కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో విలేజ్ పోర్షన్ల వద్ద సీసీ రోడ్డు ఏర్పాటు, మిగతా రోడ్డు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇటీవల రోడ్డు పనులు ప్రారంభానికి పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. సీతక్క రోడ్డు పనులు ప్రారంభించారు. సదరు కాంట్రాక్టర్ ఇంత వరకు రోడ్డు పనులను ప్రారంభించక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. 12 కిలోమీటర్ల రోడ్డును మొత్తం మూడు బిట్లుగా విభజించి పనులు చేపట్టనున్నారు. 0/0 నుండి 2/800 కి.మీ వరకు రూ. 3 కోట్ల 30 లక్షలు, 2/8 నుండి 4/400 కి.మీ వరకు రూ. 2 కోట్ల 4 లక్షలు, 4/400 నుండి 12/ 000 వరకు రూ. 9 కోట్ల 50 లక్షలు కేటాయించారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి రోడ్డు వేయాలని, ప్రజలకు సౌకర్యం కల్పించాలని ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు. మొదటి రెండు పనులను రూ. 5 కోట్ల 34 లక్షలతో కాశిందేవిపేట గ్రామానికి చెందిన సంపత్ రావు, మిగతా చివరి పనులు రూ. 9 కోట్లతో మోతిలాల్ అనే కాంట్రాక్టర్ పనుల టెండర్ దక్కించుకుని పనులు మొదలుపెట్టనున్నారు.

# ఐఆర్ఎస్ అసిస్టెంట్ కమీషనర్ పదవీ విరమణ

**మదనపల్లి గ్రామంలోని తొలి ఐఆర్ఎస్**
**పోరిక పద్దిని ఘనంగా సన్మానించిన ఉద్యోగులు**





**ములుగు, ఆగస్టు 31, ప్రభాతవార్త:** ములుగు జిల్లా మదనపల్లి గ్రామానికి చెందిన పోరిక తులసీరాం శారదలకు నలుగురు సంతానంలో మొదటి వాడైన పోరిక పద్దికి భార్య బినిత ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో అసిస్టెంట్ కమీషనర్ మరియు కస్టమ్స్, ఎక్సైజ్ అధికారిగా విధులు నిర్వహిస్తూ శనివారం పదవీ విరమణ చేయడం జరిగింది. హైదరాబాద్‌లో తోటి ఉద్యోగస్తులు మరియు కుటుంబ సభ్యులు గ్రామస్తుల ఆధ్వర్యంలో పదవీ విరమణ చేయడం జరిగింది. పద్ది తోటి ఉద్యోగస్తులు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పోరిక పద్ది మాట్లాడుతూ నేను ఈ రోజు ఈ స్థాయికి రావడానికి నాకు జన్మనిచ్చిన నా తల్లిదండ్రులకు, నాతో కష్టసుఖాల్లో పాలుపంచుకొని నేను ఈ స్థాయికి రావడానికి కారణమైన నా భార్య పిల్లలకు , కుటుంబ సభ్యులకు గ్రామస్తులకు దన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. కష్టపడి పనిచేస్తే ఏ వృత్తిలో అయినా ఉన్నతమైన స్థానానికి చేరుకోవడం కష్టమేమి కాదని అన్నారు. పట్టుదల, ఓర్పు, సహనం, క్రమశిక్షణతో ఉంటే విజయాలు తప్పక వరిస్తాయని పేర్కొన్నారు. తాను ఉద్యోగరీత్యా పదవీలో ఉన్నా లేకున్నా ఏ కష్టం వచ్చినా నా గ్రామ ప్రజలకు మరియు జిల్లా ప్రజలకు నా వంతు సహాయ సహకారాలు అందజేయడానికి నేనెప్పుడూ తోడుంటానని మనస్పూర్తిగా కోరుకుంటున్నాని తెలిపారు. మారుమూల ప్రాంతమైన ములుగు జిల్లా మదనపల్లి గ్రామంలో ఉంటూ ఈ స్థాయికి రావడం నాకెంతో సంతోషంగా ఉందని అన్నారు. అలాగే ములుగు జిల్లాలో మదనపల్లి గ్రామానికి చెందిన నేను ఐఆర్ఎస్ క్యాడర్‌కి చెందిన మొదటి వ్యక్తి కావడం గర్వంగా, సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తోటి ఉద్యోగస్తులు మరియు కుటుంబ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న బొగ్గుల వాగు

**లోతట్టు గ్రామాలకు స్తంభించిన రాకపోకలు**
**పాలకుల నిర్లక్ష్యంతో ప్రాణాలు పోతున్న వైనం**
**బొగ్గులపై వాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలి**
**ఏబిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్**
**డిబిఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షులు మదాసి సురేష్**



**ములుగు, ఆగస్టు 31, ప్రభాతవార్త:** మారుమూల ఏజెన్సీ ఆదివాసీ గ్రామమైన బొగ్గుల వాగుపై హై లెవల్ వంతెనను నిర్మించాలని ప్రముఖ న్యాయవాది అస్సైన్డ్ భూమి సమితి (ఏబిఎస్) వనయవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కలకోటి మహేందర్ మరియు దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు బొగ్గుల వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో లోతట్టు గ్రామాలకు రవాణ స్తంభించింది. దీనితో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు శనివారం బొగ్గుల వాగును సందర్శించారు. గతంలో జగ్గన్నగూడెంకు చెందిన బొగ్గుల వాగుకు పోటెత్తిన వరదలకు గతంలో ఇద్దరు అక్కా చెల్లెళ్లు కూడా మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో బొగ్గుల వాగు ఉధృతంగా ప్రవహించడంతో మిగతా గ్రామాలతో రాకపోకలు నిలిచిపోయి ఆదివాసీ, గిరిజన జగ్గన్నగూడెం గ్రామానికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతున్నాయని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులతో పాటు, సీజనల్ బారిన పడిన రోగులు ఏమైనా అత్యవసర పరిస్థితి ఏర్పడిన సామాన్య ప్రజానీకం వర్షాకాలంలో వాగును దాటలేక ఇబ్బందులు పడుతుంటే పాలకులకు కనబడటం లేదా అని మండిపడ్డారు. గిరిజన ఆదివాసీ సామాజిక వర్గానికి చెందిన జిల్లా మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క దృష్టిపెట్టి బొగ్గుల వాగుపై హై లెవల్ బ్రిడ్జిని నిర్మించి ఈ ప్రాంత ప్రజలను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గాందర్ల సారక్క, గాందర్ల సూరక్క, రాములు, సాంబయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

# సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలి

**ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు పాల్గొనాలి**
**జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పోలు రాజు**




**ములుగు, ఆగస్టు 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ ఆదేవాల మేరకు శుక్రవారం ములుగు జిల్లా జేఏసీ చైర్మన్ పోలు రాజు ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ భాగస్వామ్య సంఘాల ప్రతినిధులతో సన్నాహక సమావేశం జిల్లాలోని సంక్షేమ భవనంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పోలు రాజు మాట్లాడుతూ ఉద్యోగుల పాలిట శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానానికి నిరసనగా సెప్టెంబర్ 1వ తేదీన పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ, నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్ల కార్డులతో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి ఉదయం 10 గంటలకు బయలుదేఱ అంబేద్కర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి నిరసన ప్రదర్శన చేయాలని కమిటీ నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఈ ర్యాలీలో జేఏసీ భాగస్వామ్య సంఘ ప్రతినిధులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని కనీ వినీ ఎరుగని రీతిలో విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియుటిఎస్ అధ్యక్షులు ఎస్.సతీష్, సిపిఎస్ఈయు అధ్యక్షులు అన్నవరం రవికాంత్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వాసుదేవా రెడ్డి, టిఎన్‌జిఓస్ జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, తెలంగాణ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ భాగస్వామ్య సంఘాల నాయకులు బానోతు శ్రీనివాస్, సరిత, శ్రీవాణి, జేసింత, వరుణ్, రామ్ గోపాల్, వీరస్వామి, రవీందర్, శ్రీనివాస్ స్వామి, యశ్వంత్, బాస్కర్, సాజిద్ మరియు టీఎన్జీవోస్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఎంఈఓ సురేందర్‌ను సన్మానించిన టిటియు

**ఎంఈఓ సేవలు మరువలేనివి**
**గిరిజనులను విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఎంఈఓ**
**ములుగు జిల్లా అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్**



**ములుగు, ఆగస్టు 31, ప్రభాతవార్త:** మండల విద్యాశాఖాధికారిగా, ఉపాధ్యాయుడిగా 38 సంవత్సరాలు విధినిర్వహణ చేసిన అనంతుల సురేందర్ పదవీ విరమణ చేయడం బాధాకరమని, కానీ సర్వీసులో తప్పదని టిటియు జిల్లా అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో సురేందర్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని శాలువాతో మెమెంటో అందించి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా, ఎంఈఓగా ఎంతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన సురేందర్ అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కో ఆర్డినేటర్ కరుణాకర్, ఎస్సీ ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షులు జనగాం బాబురావు, టిపాస్ జిల్లా అధ్యక్షుడు పద్మాకర్ రెడ్డి, నోడల్ ఆఫీసర్ ప్రభాకర్, టిపిటిఎఫ్ నాయకులు గుగులోతు రాందేవ్, సీఆర్పీ కుమార్ పాడియా, బాలాజీ రవితదితరులు పాల్గొన్నారు.

# అడవిలో ప్రయాణికుల కష్టాలు....!







**పొంగి ప్రవహిస్తున్న జలగలంచవాగు**
**అడవిలో చిక్కుకున్న ప్రయాణికుల వాహనాలు**
**పస్ర నుండి వచ్చే వాహనాలు వాగు వద్ద నిలిచెను**
**మేడారం రహదారిలో విరిగిపడిన పెద్ద వృక్షం**
**సహాయక చర్యలు చేపట్టిన పోలీసులు**

**మేడారం, ఆగస్టు 31, ప్రభాతవార్త:** కుండపోత వర్షం కురిసినప్పుడల్లా ప్రయాణికులకు అవస్థలు తప్పడం లేదు. ఉన్నట్లుండి రెండు రోజులుగా కుండ పోతవగా వర్షం కురుస్తుంది. అడవిలో బాగా కురవడంతో వాగులు, వంకలు, తోగులు పొంగి ప్రవహిస్తున్నాయి. తాడ్వాయి సమీపంలోని జలగలంచ తోగు వరద ప్రవాహంతో పొంగి ప్రవహిస్తుంది . పస్ర నుండి మంగపేట, ఏటూర్‌నాగారం మీదుగా వచ్చిన వాహనాలను వరదకు నిలిచి పోయాయి. విషయం తెలుసుకున్న ప్రయాణికులు వాగు ఉధృతి తగ్గదని, వెనుదిరిగి పస్త్రకు చేరుకున్నాయి. మేడారం వైపు నుండి వాహనా లను మళ్లించేందుకు పోలీసుల ప్రయత్నాలు చేశారు. తాడ్వాయి సమీపంలో రోడ్డుపై పెద్ద చెట్టు విరిగిపడింది. ఒక వైపు కుండ పోతగా కురుస్తున్న వర్షంతో ప్రయాణికుల ఇబ్బందులు చూడలేక పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. మిషన్ల సహాయంతో రోడ్డుపై అడ్డంగా ఉన్న చెట్టును తొల గించారు. ఎట్టకేలకు ప్రయాణికులకు ప్రయాణం సునాయాసంగా సాగింది. తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పస్ర సీఐ రవీంధర్ ఆదేశాల మేరకు స్టేషన్‌లోని ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, సీఆర్‌పిఎఫ్ పోలీసులు, తాడ్వాయి గ్రామంలోని యువకులు ఈ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఇప్పటికే జలగలంచవాగు ఉధృతంగా ప్రవహించడం తగ్గలేదు. నేడు వర్షం ఉంటుందని, పోలీసులు, రెవెన్యూ అధికారులు తెలియజేస్తున్నారు.

ఏటూరునాగారం వార్త
మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు

*గోవిందరావుపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త :*



గత రెండు రోజుల నుంచి తుఫాన్ ప్రభావంతో గోవిందరావుపేట మండల వ్యాప్తంగా ఉరుములు మెరుపులతో భారీ వర్షాలు కురవడంతో, భారీ వర్షాలకు లక్నవరం చెరువు భారీ వరద వస్తుండడంతో, ఉధృతంగా ప్రవహిస్తున్న దెయ్యాల వాగు, గుండ్ల వాగు, ఎర్రడాగ్, జనగాలంచ వాగు, గుండ్ల వాగు, ప్రాజెక్టు ఉధృతంగా ప్రవహిస్తుంది. జనగాలంచ సమీపంలో 163వ జాతీయ రహదారిపై చెట్లు కూలిపోవడంతో జనులంచ వాగులోకి భారీ వరద రావడంతో బ్రిడ్జి మీదుగా ప్రవహించడంతో, వాగులోకి గుట్టల మీద నుంచి భారీ వర్షపు నీరు రావడంతో తాడువాయి హనుమకొండ వెళ్లే వాహనాలకు రెండు గంటల అంతరాయం కలిగింది. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురవడంతో కొండల్లోని వాగులు, వంకలు పొంగి పొర్లడంతో క్రమేపీ జంపన్న వాగులోకి కొత్తనీరు ప్రవేశిస్తుంది. ఇలాగే శనివారం రాత్రి, ఆదివారం భారీ వర్షాలు కురిస్తే వాగులు ఉధృతంగా ప్రవహిస్తే గోవిందరావుపేట, పసర ఎస్సీకాలనీ రాంపూర్, బొడ్రాయి, అభ్యుదయ కాలనీ, రాఘవపట్నం, ప్రాజెక్టు నగర్, పోయిన సంవత్సరం జులై 27వ తేదీన రాత్రి సెంటీమీటర్ల అతిపెద్ద భారీ వర్షం కురవడంతో గ్రామాలలోకి వరద నీరు విపరీతంగా రావడంతో గ్రామాలలో ఉన్న ప్రజలు అతలా కుతులమయ్యారు. అదేవిధంగా శనివారం భారీ వర్షానికి గ్రామాలలోకి భారీ వరద నీరు వచ్చే అవకాశం ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

# డిజేలకు అనుమతి లేదు



**జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐపిఎస్**

**ములుగు క్రైమ్, ఆగష్టు 31, ప్రభాతవార్త :**గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ములుగు జిల్లా ప్రజలకు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు మండపాల నిర్వహకులకు జిల్లా పోలీస్ శాఖ తరుపున ఎస్పీ డా॥ శబరీష్ పలు సూచనలను తెలియజేయడం జరిగింది. గణేష్ మండపాల నిర్వహకులు తమ వివరాలను తప్పనిసరిగా పోలీసులకు తెలియపరచాలని ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం నిమజ్జనం తేది, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వెబ్సైట్ హెచ్‌టిటిపియస్://పోలీస్‌పోర్టల్.టియస్‌పోలీస్.జిఓవి.ఇన్ ద్వారా లాగిన్ అయి మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదు చేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న అనతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్‌లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్ అయ్యాక పోలీస్ స్టేషన్ నుండి వచ్చే అనుమతితోపాటు క్యూఆర్ కోడ్‌ను వారు జారీ చేసిన సూచనల పట్టికను మండపం వద్ద అందరికీ కనపడే విధంగా ఉంచాలని ఎస్పీ తెలియజేశారు. గణేష్ మండపాలలో విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి. షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల కరెంటు వైరును ఉపయోగించాలి, మంటలు ఆర్పే సిలిండర్ లను ఇసుక బకెట్స్, నీళ్ల బకెట్స్‌లను మండపానికి సమీపంలో తప్పని సరిగా ఉంచుకోవాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు ఫోన్ నెంబర్లతో కూడిన ఫెక్సీలను మండపం వద్ద తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. నిమ్మజ్జన బాధ్యత కోసం వారికి ప్రత్యేక టీషర్ట్‌లో ఉండాలి. వృద్ధులు, చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తక్కువ శబ్ద కాలుష్యంతో కేవలం రెండు స్పీకర్లను ఒక మైకు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి. మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేను ఏర్పాటు చేయరాదు. గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యతగల షెడ్ ఏర్పాటు చేయవలెను. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీరు ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, లక్కీ డ్రాలు నిర్వహించడం. అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు, పాడటంపై పూర్తిగా నిషేధం విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి. పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ తెలియజేశారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు జిల్లా, ఆగష్టు 31, ప్రభాతవార్త** :ములుగు జిల్లాలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నందున ఎవరు ప్రయాణాలు చేయవద్దని వర్షాలు తగ్గుముఖం పట్టేంత వరకు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్ రూమ్ సెల్ నెం. 6309842395, 08717-293246 లేదా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109ను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు. జిల్లాలో ఆగష్టు 31, సెప్టెంబర్1న అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వీటి వల్ల పెద్ద ఎత్తున వరదలు వచ్చే ప్రమాదం ఉందని, దీనిని గమనించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అతి భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అధికారి హెడ్ క్వార్టర్ మైంటైన్ చేయాలని, రోడ్ల పై వరద నీటిని ఎప్పటికప్పుడు స్థానిక సంస్థ సిబ్బంది క్లియర్ చేయాలని, విద్యుత్ సరఫరా త్రాగునీటి సరఫరా ఎప్పటికప్పుడు పునరుద్దరణ చేసేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. భారీ వరదలు వచ్చే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా పునరావాస కేంద్రాలను సిద్దం చేయాలని అన్నారు. భారీ వర్షాల నేపద్యంలో జిల్లాలోని నీటి వనరులు అందులోని నీటి నిల్వ పరిస్థితి, చెరువు కట్టలు మొదలవు వాటిని అధికారులు పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అతి భారీ వర్షాలను నేపథ్యంలో ప్రజలు అధికార యంత్రాంగానికి సంపూర్ణంగా సహకరించాలని 48 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎస్ఎం హెచ్ హాస్టల్ ఏర్పాటు చేయాలి... సొంది వీరయ్య

**గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కి వినతి పత్రం**

**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం), ఆగష్టు 31, ప్రభాతవార్త :** ఏజెన్సీ విద్యార్థులకు ఎస్ఎంహెచ్ హాస్టల్ ఏర్పాటు చేయాలని జిపిస్పీ రాష్ట్ర కన్వీనర్ సొందే వీరయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను, జూనియర్ కళాశాలను ఆయన సందర్శించారు. జూనియర్ కళాశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులకు హాస్టల్ వసతి ఏర్పాటు చేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సొంది వీరయ్య మాట్లాడారు. నూగూరు వెంకటాపురం తాలూకా ఎంతో చరిత్ర కలిగిన ప్రాంతం అన్నారు. బ్రిటిష్ పాలన జరిగిన సమయంలో ఆదివాసులకు బ్రిటిష్ ప్రభుత్వాలకు యుద్దాలు జరిగాయన్నారు. ఆ యుద్దంలో ఆదివాసీలు గెలిచారని ప్రకటనలో పేర్కొన్నారు. వెంకటాపురం మండలంలో జూనియర్ కళాశాల రాకుండా రాజకీయ పార్టీలు అడ్డుకున్నాయని ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివాసీ సంఘాల ఉద్యమ ఫలితంగానే జూనియర్ కళాశాల వచ్చిందని ప్రకటనలో తెలియచేసారు. జూనియర్ కళాశాల వచ్చిందని ప్రకటనలో తెలియచేసారు. జూనియర్ కళాశాల విద్య అభ్యసిస్తున్న గిరిజను విద్యార్థులకు వసతి గృహంగా పాత సబ్ జైలు కేటాయించాలని తహసీల్దార్‌ని వినతి పత్రంలో కోరారు. ఆదివాసీలను ఉన్నత విద్యకు బుర్జా రాజకీయ పార్టీలు దూరం చేస్తున్నాయని వాపోయారు. ఇప్పగూడెం గ్రామానికి చెందిన మొడెం వంశీ అంతర్జాతీయ బరువుల పోటీల బంగారు పథకం సాదించినందకు జీపిస్పీ ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. ఆదివాసీ హక్కుల అమలుకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట జిపిస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి, జిల్లా అధ్యక్షులు రేగా గణేష్ వున్నారు.



# కలెక్టర్ కస్తూర్బా స్కూల్ ఆకస్మిక తనిఖీ

**వరంగల్, ఆగస్టు 31, ప్రభాతవార్త :**

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఖానాపూర్ మండల్ అశోక్ నగర్‌లోని కస్తూర్బా (కెజివిబి) స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల అందులో ఉన్న అంగన్వాడీ కేంద్రంతో పాటు ఖానాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అశోక్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి పిల్లల క్లాస్ రూమ్‌లు, వంట గదిలో ఉన్న, కూరగాయలు, ధాన్యం నిలువ గదిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థులకు ఇచ్చే ఆహారం నాణ్యత ప్రమాణాలు పరిశీలనకు ఫుడ్ ఇన్స్పెక్టర్‌కు శాంపిల్స్ పంపించాలని ఖానాపూర్ తహసీల్దార్ కిరణ్ కుమార్‌కు ఆదేశాలు ఇచ్చారు. అశోక్ నగర్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్ తనిఖీలో భాగంగా ఆహారం నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో స్కూల్ హెడ్‌మాస్టర్, అంగన్వాడి టీచర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వం నిర్దేశించిన పిల్లల ఆహార నియమాల పట్టిక (మెను) ప్రదర్శించాలని అంగన్వాడి టీచర్‌ను ఆదేశించారు. వర్షాకాలంలో పాఠశాలల ఆవరణలో ఆట స్థలాలులో గుంతలు లేకుండా చూసుకోవాలని, నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తపడవలసిందిగా, స్కూలు యాజమాన్యం పూర్తి బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో కిచెన్ గార్డెన్‌కి సంబంధించిన మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తగు సూచనలు ఇచ్చారు. ఖానాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శనలో భాగంగా వర్షానికి గదిపై కప్పు కురుస్తుందని గుర్తించి, రానున్న రోజుల్లో ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా, దాని మరమ్మతులకు కావలసిన రిపోర్టును తయారు చేసివ్వాల్సిందిగా డిటిడిఓను ఆదేశించారు.





# మండల విద్యాశాఖ అధికారులకు శిక్షణ



**భూపాలపల్లి, ఆగస్టు31, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలో అభ్యసిస్తున్న విద్యార్థుల వివరాలు, ఉపాధ్యాయుల వివరాలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు అన్నింటిని యుడైస్ ప్లస్ నందు ఏ విధంగా నమోదు చేయాలనే విషయంలో ఒక రోజు శిక్షణ మండల విద్యాశాఖ అధికారులకు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కల్పించే సౌకర్యాలను యుడైస్ ప్లస్‌లో నమోదైన వివరాల ప్రకారం నిధులు, మౌలిక సదుపాయాలు కల్పించటం జరుగుతుందన్నారు. కావున లబ్ది పొందేందుకు తప్పని సరిగా పాఠశాలలకు సంబంధించిన వివరాలను సెప్టెంబర్ 30వ తేదిలోగా నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ దుప్పటి రాజగోపాల్, అసిస్టెంట్ ప్రోగ్రామర్ హేమలత, టెక్నికల్ పర్సన్ మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

విషజ్వరాలు విజృంభిస్తున్న తరుణంలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా వైద్యులకు ఆదేశించారు. శనివారం జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం పరిధిలోని ఆస్పత్రులు, వసతిగృహాలు, పాఠశాలల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా సామాజిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి ఆస్పత్రిలో వైద్యుల అటెండెన్స్, రిజిష్టర్లను తనిఖీచేశారు. ఔట్‌పేషెంట్, ఇన్‌పేషెంట్‌లకు సంబంధించిన వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ రోజు వైద్యులు, సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలని, సమయపాలన పాటించాలని, సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని, డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు ప్రబలుతున్న తరుణంలో రోగులకు మెరుగైన వైద్య అందించాలని ఆదేశించారు. రోగులకు అందించే ఆహారం గురించి ఆరాతీసి నాణ్యమైన, శుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. అలాగే ఆస్పత్రిలో జ్వరంతో బాధపడుతూ చికిత్సకోసం వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రతీ ఒక్కరు వ్యక్తిగతంగా పరిశుభ్రత ఖచ్చితంగా పాటించాలని, స్వచ్ఛమైన కాచిన నీటిని తాగాలని, వేడి ఆహారం తీసుకోవాలని రోగులకు సూచించారు.

**విద్యార్థులు మంచి ఫలితాలు సాధించే దిశగా సన్నద్ధత కావాలి..:**

కేజీబీవీ వసతి గృహాన్ని, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలను, ఎస్సీ వసతి గృహాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా సందర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా వంటశాలలోని బియ్యం, పప్పు, గుడ్లు తదితర వంటసరుకుల నాణ్యతను పరిశీలించి వంటగదిలో పరిసరాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టాలని, పురుగు పట్టిన ఎక్కువ కాలం నిల్వ ఉంచిన ఆహార ఉత్పత్తులను ఉపయోగించకూడదని సిబ్బందిని ఆదేశించారు. అలాగే మరుగుదొడ్లు, మూత్రశాలలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు అందించే ఆహారాన్ని పరిశీలించి శుచి రుచికరమైన మంచి భోజనాన్ని అందించాలన్నారు. అదేవిధంగా 9,10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. 2025 పది ఫలితాల్లో 10జీపీఏ సాధించాలని విద్యార్థులకు సూచించారు. అందుకు తగ్గట్లుగా ఉపాధ్యాయులు చెప్పే బోధన పాఠాలను శ్రద్ధగా విని నేర్చుకోవాలని, మంచి ఫలితాలు సాధించే దిశగా సన్నద్ధత కావాలని సూచించారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. అనంతరం మోతె ప్రైవేటు వైద్యశాలల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆస్పత్రిలోని వైద్యులు, సిబ్బందిని డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ యాక్టు ప్రకారం నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, ప్రతీరోజు అందుబాటులో ఉండే వైద్యుల పేర్లను బోర్డుపై ప్రదర్శించాలని, అలాగే టెస్టుల పేరుతో ఆస్పత్రికి వచ్చే రోగులనుంచి అడ్డగోలుగా డబ్బులు వసూలు చేయరాదని, అలా చేస్తే చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. అదేవిధంగా ప్రజలకు తెలిసే విధంగా ఆస్పత్రిలో అందించే వివిధ వైద్యసేవల వివరాలను, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, యాక్టు కింద టెస్టుల చార్జీల వివరాలను బోర్డుపై ప్రదర్శించాలని ఆదేశించారు. వైద్యులు ప్రతీరోజు రోగులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. పర్యవేక్షణలో ఆర్డీవో వెంకన్న, ఇన్‌చార్జి డీఎం హెచ్ఓ రవీందర్‌గౌడ్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో మధుసూదనచారి, సంబంధిత అధికారులు, సిబ్బంది, వైద్యులు, నర్సులు పాల్గొన్నారు.

# వసతులతోనే కేసుల సత్వర పరిష్కారం

## రాష్ట్ర హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద



**జనగామ టౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త :**

న్యాయవాదులకు వసతుల కల్పనతోనే కేసులు సత్వరమే పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని రాష్ట్ర హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద అన్నారు. శనివారం హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద జిల్లాకు విచ్చేసిన సందర్భంగా కోర్టులో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా న్యాయమూర్తులు, న్యాయవాదులతో కలిసి కోర్టు ఆవరణలో మొక్కను నాటారు. మహిళా బార్ అసోసియేషన్‌ను ప్రారంభించి సందర్శించి సంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం రక్తదాన శిబిరం ప్రారంభించడమే కాకుండా సందర్శకుల కొరకు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును కూడా ప్రారంభించి స్వయంగా వైద్యులచే పలు పరీక్షలు చేయించుకున్నారు. అదేవిధంగా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ కోర్టును ప్రారంభించి బార్ అసోసియేషన్ సభ్యులతో క్రీడలో పాల్గొన్నారు.

మహిళల ఒరకు ఏర్పాటు చేసిన రెస్ట్‌రూమ్‌ను, బార్ అసోసియేషన్‌లో ఏర్పాటు చేసిన లైబ్రరీని ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా బార్ అసోసియేషన్ హాల్‌లో ఎలగందుల చంద్రరుషి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జడ్జి సూరేపల్లి నంద మాట్లాడుతూ న్యాయమూర్తులకు, న్యాయవాదులకు మధ్య మంచి సత్సంబంధాలు ఉన్నప్పుడే కోర్టులో కక్షిదారులకు సజావుగా న్యాయం జరుగుతుందన్నారు. జనగామ కోర్టులో పర్యటించి ఒకేసారి పలు అభివృద్ధి పనులలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. న్యాయవాదులు పలు సమస్యలను విన్నవించగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయవాదుల సమస్యలను నెలలోగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జనగామ బార్ అసోసియేషన్‌లో ఏమైనా సమస్యలు, అవసరాలు ఉంటే తనవంతు సహాయం చేస్తానన్నారు. న్యాయవాదులు కలిసికట్టుగా పనిచేసి కక్షిదారులకు త్వరితగతిన న్యాయం చేకూరేలా కృషి చేయాలన్నారు. ఈసందర్భాన్ని పురస్కరించుకుని బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు కలిసి తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నందను ఘనంగా శాలువాలు, పూలబొకేలతో సన్మానించారు. సమావేశంలో జనగామ జిల్లా ప్రధాన న్యాయమూరినత రవీంద్రశర్మ, సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సుచరిత, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సందీప, సీనియర్ అడ్వకేట్ ప్రసాద్‌రావు, జాన్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, శ్రీరాం శ్రీనివాస్, స్టీఫెన్, నాగరాజు శర్మ, వస్సీరు చంద్రశేఖర్, సాదిక్అలీ, పసునూరి మురళి, జమాల్‌షరీఫ్, సిద్దులు, లక్ష్మణస్వామి, మహేందర్, మహిళా న్యాయవాదులు ఎం.రేణుక, శ్రీదేవి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.





# హైకోర్టు జడ్జి నందకు స్వాగతం పలికిన కలెక్టర్, డీసీపీ

**జనగామ టౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త :**

హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద జనగామ జిల్లాకు విచ్చేసి కోర్టులో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ముందుగా జనగామ జిల్లాకేంద్రంలోని రోడ్లు భవనాల అతిథి గృహంలో హైకోర్టు జడ్జి సూరేపల్లి నందకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, డీసీపీ రాజమహేంద్రనాయక్‌లు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం హైకోర్టు జడ్జి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.



# దుగ్గొండిలో గంజాయి పట్టివేత

**దుగ్గొండి, ఆగస్టు 31, ప్రభాతవార్త**

అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని పట్టుకున్న సంఘటన మండల కేంద్రం దుగ్గొండిలో శనివారం నెలకొంది.

ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో దుగ్గొండి బస్టాండ్‌లో ఇద్దరు వ్యక్తులు అనుమానస్పంగా ఉన్న ఇద్దరి వ్యక్తులను తనిఖీ చేయగా వారి వద్ద అందజా రెండు కిలోల గంజాయి లభ్యమైనట్లు నిందితులు కందిపెల్లి మహేష్, కందిపెల్లి రాకేష్ దుగ్గొండి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన వారిని, వీరు గంజాయిని కర్ణాటక బీఆర్ సిటీ నుంచి తీసుకువచ్చి అట్టి గంజాయిని వరంగల్ రైల్వే స్టేషన్ ఏరియాలో గుర్తు తెలియని గంజాయి తాగు వ్యక్తులకు అధిక ధరకు అమ్ముకొనుటకు వెళ్ళుటకు బస్సు కోసం ఎదురుచూస్తుండగా అట్టి వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# గణేష్ ఉత్సవ నిర్వాహకులు నియమ నిబంధనలు పాటించాలి..

### వరంగల్ ఏసిపి నందిరాం నాయక్

### సమావేశంలో పాల్గొన్న సిఐలు ఎస్ఐలు

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త :** రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వరంగల్ సబ్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసే గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాటించాల్సిన నియమ నిబంధనల గురించి వెంకటేశ్వర గార్డెన్‌లో వరంగల్ పోలీసులు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వరంగల్ ఎసిపి నందిరాం నాయక్ విచ్చేసి నిర్వాహకులకు ఉత్సవ నియమ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1. మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా ముందుగా పోలీసుల అనుమతి పొందాల్సి ఉంటుందని గణేష్ మండపాల నిర్వహకులు ముందుగా తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్‌సైట్ హెచ్‌టిటిపియస్://పోలీస్‌పోర్టల్స్. టియస్‌పోలీస్. జిఓవి.ఇన్ ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదు చేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. 2. గణేష్ మండపాలను ఎవరికి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. 3. గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి. 4. ఎవరికి ఇబ్బంది కాకుండా తక్కువ సౌండ్ వచ్చే స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి. 5. మండపాల్లో ఎట్టి పరిస్థితులోను డిజేలను ఏర్పాటు చేయరాదు. 6. గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో నీళ్లు, ఇసుక డ్రమ్ములు ఏర్పాటు చేసుకోవాలి. 7. గణేష్ మండపాల వద్ద అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తి నిషేదం. 8. ఏదైనా సమస్యవస్తే తక్షణమే డయల్ 100గాని, స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలందరూ కూడా గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకొని పండుగను విజయవంతం చేయాలని కోరుతున్నాం. ఈ సమావేశంలో మిల్స్ కాలనీ సిఐ మల్లయ్య, మట్టెవాడ సిఐ గోపి, ఎస్సైలు నవీన్ కుమార్, విటల్, వెంకన్న, చందర్‌తోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# అధికారం కాదు ప్రజలే శాశ్వతం

### పలు కుటుంబాలకు ఆత్మీయ పరామర్శ

### మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త :**

అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదు. అధికారాన్ని నిర్ణయించే ప్రజలే శాశ్వతం అంటూ అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజలకు అండగా తనను నమ్ముకున్న ప్రజల కోసం నిత్యం తపిస్తూ వారికి అండగా నిలుస్తున్నాడు. తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు 23వ డివిజన్ బి.ఆర్.ఎస్. పార్టీ ముఖ్య నాయకుడు కర్ణకంటి కుమార్ ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందగా విషయం తెలుసుకున్న నన్నపునేని నరేందర్ శనివారం అతని నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటానని మనోధైర్యాన్ని కల్పించి అతని జన్మదినం సందర్భంగా శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లక్ష్మినగర్‌కు చెందిన వంటల నీలమ్మ భర్త ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. అలాగే లక్ష్మినగర్‌కు చెందిన బండి వీరాస్వామి దశదిన కర్మకు హాజరై వారి అతడి చిత్ర పటానికి నివాళులుఅర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కుడా డైరెక్టర్ మోడెం ప్రవీణ్, ఉద్యమ నేత నీలం రాజ్ కిషోర్, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, ఇన్చార్జులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉద్యోగికి పదవి విరమణ సహజం

### నగర మేయర్ గుండు సుధారాణి

### పదవి విరమణ పొందిన ఆర్.ఓ. సుదర్శన్‌కు ఘన సన్మానం

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, పభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగికి విరమణ సహజం అని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం పదవి విరమణ పొందిన రెవెన్యూ అధికారి సుదర్శన్‌కు జేఏసి ఆధ్వర్యంలో బల్దియా కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి మేయర్ హాజరై ఆర్ఓ సుదర్శన్ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సుదర్శన్ జీ డబ్ల్యూఎంసిలో వివిధ హోదాల్లో సమర్ధవంతంగా సేవలు అందించారని కితాబిచ్చిన మేయర్ ఉద్యోగ పదవికి మాత్రమే విరమణ ఉంటుందని సేవకుకాదని సామాజిక సేవలలో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ సి.హెచ్. రాజేందర్ రెడ్డి, సిఎం హెచ్ఓ డా॥ రాజేష్, హెచ్.ఓ రమేష్ డిప్యూటీ కమిషనర్‌లు రవీందర్ కృష్ణారెడ్డి ప్రసన్న రాణి జేఏసి అధ్యక్షులు గౌరి శంకర్ కార్యవర్గ సభ్యులు ధర్మరాజు రాజరపు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





# వరంగల్ తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

### వరంగల్ మండల తహసీల్దార్ మహమ్మద్ ఇక్బాల్

**వరంగల్, ఆగస్టు 31, ప్రభాతవార్త :**

వాతావరణ శాఖ జారీ చేసిన సూచనల మేరకు భారీ వర్షాల నేపథ్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ఆదేశాల మేరకు వరంగల్ తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు వరంగల్ మండల తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా వరంగల్ మండలంలో ముంపు ప్రాంతాలైన ఏనుమాముల, శ్రీనగర్ బాలాజీనగర్, చాకలి ఐలమ్మ నగర్‌తో పాటు ముఖ్యంగా హంటర్ రోడ్ ప్రాంత పరిధిలోని 28వ డివిజన్‌లో ఉన్న సాయినగర్, ఎన్టీఆర్ నగర్ లోతట్టు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా అత్యవసర పరిస్థితిలో కలెక్టర్ వరంగల్ కంట్రోల్ రూమ్ టోల్‌ఫ్రీ నెంబర్ 18004253424లో గాని తహసీల్దార్ వరంగల్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 701362828, 9948225160లలో సంప్రదించి వివరాలు తెలియపరచాలని ఈ సందర్భంగా తహసీల్దారు ప్రజలకు ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.






# మల్లన్న సన్నిధిలో నందీశ్వరస్వామికి అభిషేకం



**ఐనవోలు, ప్రభాతవార్త**

ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి దేవస్థానంలో శనివారం మొట్టమొదటిసారిగా బహుళ త్రయోదశిని పురస్కరించుకుని శ్రీనందీశ్వరస్వామివారికి అభిషేకం కార్యక్రమం కోమల్లపల్లి సంపత్‌కు మార్ ప్రత్యేక అర్చక బృందంచే జరిపించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, మాజీ ఎంపీపీ మధుమతి దంపతులు పాల్గొని శ్రీనందీశ్వరస్వామి వారికి అభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, ఆలయ మాజీ చైర్మన్ మునిగాల సమ్మయ్య దంపతులు, దేవాలయ ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్‌శర్మ, వేద పారాయణదార్ పురుషోత్తమశర్మ, అర్చకులు నందనం మధుశర్మ, నందనం భానుప్రసాద్ , పాతర్లపాటి నరేష్‌శర్మ, మడికొండ దేవేందర్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# పురాతన దేవలయాల అభివృద్ధి కోసం నావంతు కృషి చేస్తా

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

**సంగెం, ఆగస్టు 31, ప్రభాతవార్త**

పురాతన దేవాలయాల అభివృద్ధి కోసం ఎండెమెంట్ ద్వారా నిధులు వచ్చే విధంగా కృషి చేస్తానని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. సంగెం మండల పరిధిలోని కాట్రపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మహాలక్ష్మి, పోచమ్మతల్లి, అభయాంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పాల్గొని వేదపండితుల మంత్రాలతో పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు పొందారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేను అత్యంత ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రకాష్‌రెడ్డి గవిచర్ల గ్రామంలో నిర్మించతలపెట్టిన గుండబ్రహ్మయ్యస్వామి(శివాలయం) పునర్నిర్మాణం కోసం భూమి పూజ శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పురాతన దేవాలయాల అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని ప్రతి గ్రామంలో దేవాలయాలు నిర్మించుకోవాలని ప్రతి ఒక్కరు ఆ యొక్క భగవంతున్ని భక్తి మార్గంలో నివిడీకృతమైనప్పుడే గ్రామాల్లో ప్రశాంతత ఏర్పడుతుందని ప్రతి రోజు దేవాలయాలకు వెళ్లి పూజలు చేయించుకుంటే మానసిక ఒత్తిడి నుండి మనస్సు ఉత్తేజపరచబడుతూ మనలో ఉండబడే ద్వేశం, ఈర్శ, ఆర్థిక బంధనలతో కృంగిపోతున్న మన అంతరాత్మకు ప్రశాంతత ఏర్పడుతుందని ఆయన ఉద్బోదించారు. నూతన ఆలయాల నిర్మాణం కాని, పురాతన ఆలయాల నిర్మాణం కోసం తనవంతు ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తానని పునరుద్ఘటించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి గూడ సుదర్శన్‌రెడ్డి, సంగెం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జనగామ రమేష్, విలాసాగరం వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి గూడ సంపత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దొనికల రమ శ్రీనివాస్, తదితర నాయకులు, ప్రజలు మహిళా సంఘాల నాయకురాళ్లు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రావణమాసం చివరి శనివారం పూజలు

**-వైభవంగా శ్రీఅభయ ఆంజనేయస్వామి వార్షికోత్సవం**

*రఘునాథపల్లి, ఆగస్టు 31 (ప్రభాతవార్త) :*



శ్రావణమాసం చివరి శనివారం కావడంతో రఘునాథపల్లి మండలకేంద్రంలోని శ్రీ మహాదేవ స్వామి దేవాలయ ప్రాంగణంలో భక్తులు ప్రజలతో కిటకిటలాడింది. మహిళలు ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అభయాంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు చేసి మూడుసంవత్సరాలు పూర్తికావడంతో ఆంజనేయస్వామి విగ్రహ దాత బచ్చు భులేశ్వరి చిరంజీవి గుప్త దంపతుల నేపథ్యంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు ఏర్పాటుచేశారు. ఆలయ ప్రాంగణంలో పూజారి పిండిప్రోలు శ్రీనివాస్‌శర్మ నేపథ్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఆంజనేయస్వామికి అర్చన ఏర్పాటుచేశారు. భక్తులకు తీర్థప్రసాదం అందచేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వై.కుమార్‌గౌడ్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కోళ్లరవి, చింతకింది కృష్ణమూర్తి, గ్రామ ప్రముఖ వ్యాపార వేత్తలు వేదకుమార్, బచ్చు శ్రీధర్ ప్రియాంక, బచ్చుశ్రీనివాస్, బెల్దె శ్రీనివాస్, గౌరిశంకర్, లగిశెట్టి లింగయ్య, పోకల పోషనాథం, కరుణాకర్, సంపత్, కోళ్లరాజు పాల్గొన్నారు.

# శ్రీసోమేశ్వర ఆలయ ఈవోగా మోహన్‌బాబు

*పాలకుర్తి, ఆగస్టు 31 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలకేంద్రంలో శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఇన్‌చార్జి ఈవోగా మోహన్‌బాబు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం మోమన్‌బాబు శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఈవోగా విధుల్లో ఉన్నారు. ఇప్పటివరకు పాలకుర్తి ఆలయ ఇన్‌చార్జి ఈవోగా పనిచేసిన శ్రీకోదండరామస్వామి దేవాలయం నవాబుపేట ఈవో భాగం లక్ష్మీప్రసన్న సెలవుపై వెళ్లగా ఇన్‌చార్జి ఈవోగా మోహన్‌బాబు బాధ్యత స్వీకరించారు.

# ఉద్యోగికి పదవీ విరమణ సహజం

*బచ్చన్నపేట, ఆగస్టు 31 (ప్రభాతవార్త) :*



ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ సహజం అని కొడ్వటూరు సిద్దేశ్వర స్వామి దేవస్థానం ఈవో చిందం వంశీ అన్నారు. శనివారం దేవస్థానం వద్ద జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వి.మధు దేవాలయంలో 34సంవత్సరాలుగా విధులు నిర్వహించి శనివారం పదవీ విరమణ కార్యక్రమం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఈవో వంశీ, ఆలయ ముఖ్య అర్చకులు ఓం నమశ్శివాయ, అర్చకులు మహాశివుడు, సంగమేశ్వర్, సదాశివుడు, దేవాలయ సిబ్బంది లక్ష్మీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్, రామచంద్రస్వామి, దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ జేడికల్ కె.రాములు, శ్రీకోదండరామస్వామి దేవస్థానం నవాబుపేట జూనియర్ అసిస్టెంట్ రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# బాలికల వసతిగృహ సంక్షేమ అధికారి కవిత సస్పెన్షన్

*జనగామ టౌన్, ఆగస్టు 31 (ప్రభాతవార్త) :*

షెడ్యూల్డ్ కులాల కళాశాల బాలికల వసతిగృహ సంక్షేమ అధికారి టి.కవితను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా శనివారం సస్పెన్షన్ చేసినట్లు జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనగామ పట్టణంలోని ధర్మకంచలోగల షెడ్యూల్డ్ కులాల కళాశాల బాలికల వసతి గృహాన్ని ఈనెల 13వ తేదీన ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించి తనిఖీలో సంబంధిత వసతి గృహంలో వంటగది, స్టోర్ రూమ్ బాత్‌రూంలు పరిశుభ్రంగా లేవని, వసతి గృహ సంక్షేమ అధికారి హాస్టల్ రిజిస్టర్లు సరిగా నిర్వహించలేదని, విద్యార్థినులకు అందించాల్సిన కాస్మోటిక్ చార్జీలు చెల్లించలేదని జిల్లా కలెక్టర్‌కు ప్రాథమిక నివేదిక అందించిన నేపథ్యంలో వసతిగృహ అధికారి కవితను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరపాలి

**-ఏసీపీ అంబటి నర్సయ్య**

*పాలకుర్తి, ఆగస్టు 31 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకోవాలని ఏసీపీ అంబటి నర్సయ్య కోరారు. వరంగల్ సీపీ ఆదేశాల మేరకు శనివారం వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులతో పోలీస్‌స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశంను నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని, శాంతిభద్రతలకు ఎలాంటి ఆటంకం లేకుండా పండుగను అందరూ సోదరభావంతో సామరస్యపూర్వకంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పండుగ సందర్భంగా ఎలాంటి అపోహలకు తావివ్వద్దని, ప్రజలకు తమస్థాయిలో అవగాహన కల్పించాలని శాంతి కమిటీ సభ్యులకు విజ్ఞప్తిచేశారు. ఇతర మతాల వారి మనోభావాలను దెబ్బతీసే పనులు చేయవద్దని, పండుగ సందర్భంగా సామాజిక మాధ్యమాలైన ట్విట్టర్, ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రాగ్రామ్‌తో సహ ఏదైనా సోషల్‌మీడియా ప్లాట్‌ఫారంలో అభ్యంతకరమైన పోస్ట్ షేర్ చేయబడితే వెంటనే సంబంధిత వ్యక్తి గురించి జనగామ పోలీసులకు గానీ, డయల్ 100కు కాల్‌చేసి చెప్పాలని, వచ్చే వదంతులపై గట్టి నిఘా ఉంచడంతోపాటు సంఘ వ్యతిరేకులు, అశాంతిని వ్యాప్తిచేసే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని ఏసీపీ హెచ్చరించారు. సమావేశంలో పాలకుర్తి, దేవరుప్పుల ఎస్ఐలు సాయిప్రసన్నకుమార్, సృజన్‌కుమార్, లింగారెడ్డి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

*రఘునాథపల్లి, ఆగస్టు 31 (ప్రభాతవార్త) :*



ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని జనగామ ఆర్డీవో కొమురయ్య అన్నారు. రఘునాథపల్లి తహసీల్దార్‌గా విధులు నిర్వర్తించిన పురం యుగంధర్ శనివారం పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్డీవో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉద్యోగంలో ఉన్న ప్రతీ ఒక్కరికి బదిలీలు, పదవీ విరమణలు సహజమని, దీనికి బాధపడకుండా ఆస్వాదించాలన్నారు. పదవిలో ఉన్న సమయంలో ఉద్యోగంలో కలివిడిగా ఉంటూ అంకితభావంతో పనిచేస్తే ఎప్పుడూ ప్రజల మన్ననలు పొందుతారని, ఆ కోవకు చెందిన వ్యక్తి పురం యుగేంధర్ అని కొనియాడారు. అనంతరం తహసీల్దార్‌ను శాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, రూరల్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ డి.నరేష్‌యాదవ్, మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మీ, మాజీ జడ్పీటీసీ రాంబాబు, మాజీ సర్పంచ్ పోకల శివకుమార్, డీటీ విమల, ఆర్ఐలు శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, నాయకులు మేకల నరేందర్, గవ్వాని నాగేశ్వర్‌రావు, లోనెశ్రవణ్‌కుమార్, చెంచ రమేష్, గొరిగె రవి, గాదె రమేష్, హుస్సేన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

*దుగ్గొండి, ఆగస్టు 31, (ప్రభాతవార్త)*

మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన సాంబయ్యగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. శనివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాల గౌడ జనహక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు అనంతుల రమేష్‌గౌడ్ పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఎలా మృతిచెందారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో మోకుదెబ్బ జిల్లా కార్యదర్శి మద్దెల సాంబయ్యగౌడ్, మండల అధ్యక్షుడు తడుక కొమురయ్యగౌడ్, యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడు ఏరుకొండ కరుణాకర్‌గౌడ్, గుండెబోయిన సుధాకర్‌గౌడ్, ముత్యాల శ్రీనివాస్‌గౌడ్, దొమ్మాటి రాములు గౌడ్, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**జనగామ వార్త**



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

# ఉత్తమ సేవలతో ప్రతీ ఉద్యోగికి గుర్తింపు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ఉత్తమ సేవలతో ప్రతీ ఉద్యోగికి గుర్తింపు ఉంటుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో శనివారం అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా ప్రభుత్వ అధికారిగా ఉత్తమ సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్ (తహసీల్దార్) పురం యుగంధర్ దంపతులను మెమెంటో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులుగా ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలను పొందుతూ తోటి సహోద్యోగులకు మార్గదర్శకులుగా గుర్తింపు పొందడం మధురానుభూతినిస్తాయని తెలియచేశారు. అనంతరం సన్మాన కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొని వారిని అభినందించారు. జనగామ ఆర్డీవో కొమురయ్య, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వర స్వామి వారకళ్యాణం

*చిల్పూరు, ఆగస్టు 31(ప్రభాతవార్త) :*



చిల్పూరు మండలకేంద్రంలో ప్రసిద్దిగాంచిన శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి సన్నిధిలో శనివారం సందర్భంగా అర్చకులు వేదమంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణంను నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు కళ్యాణాన్ని చూసేందుకు గాను వివిధ గ్రామాలు, పట్టణాలనుంచి అధికసంఖ్యలో హాజరై కన్నులార వీక్షించారు. స్వామివారి కళ్యాణం అనంతరం అన్నదాతలు హన్మకొండ వాస్తవ్యులు బురుగు జ్యోతి-ఆదిత్య, అక్షిత కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ఎస్.మోహన్‌బాబు, కె.మోహన్, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి

*పాలకుర్తి, ఆగస్టు 31 (ప్రభాతవార్త) :*

పాలకుర్తి మండల ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నందా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ముందుగా ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. పూజల అనంతరం బొమ్మెర గ్రామంలో మహాకవి పోతన సమాధిని సందర్శించారు.



# ఎస్సీ ఎస్టీ బీసీ కళాశాలలో సీట్ల సంఖ్య పెంచాలని ఎమ్మెల్యేకి వినతి

<u>*నర్సంపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త*</u>

ఎస్సీ ఎస్టీ బీసీ కళాశాలలో సీట్ల సంఖ్య పెంచాలని,నర్సంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవన ఏర్పాటుకు ఏబిఎస్ఎఫ్, ఏఐఎఫ్‌డిఎస్ సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ కళాశాల హాస్టల్‌లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సీట్లు పెంచాలని,అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ కాలేజ్ హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేసి



విద్యార్థులను ఆదుకోవాల్సిందిగా కోరారు.అదేవిధంగా నర్సంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వివిధ మండలం నుండి ఇంటర్మీడియట్ అడ్మిషన్ కోసం కళాశాల ఆశ్రయించారు.అట్టి కళాశాల పాత భవనం కావడం వలన విద్యార్థుల తరగతి గదిలో క్లాసులు నిర్వహిస్తున్న క్రమంలో విద్యార్థులపై పెచ్చులు ఊడి పడడంతో భయం గుప్పెట్లో విద్యార్థులు ఉంటూ విద్యను అభ్యసించే పరిస్థితి నెలకొందాన్ని అన్నారు.కావున తమరు స్పందించి నర్సంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంత భవనం ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్పు విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీను, రాజేష్, రవి, నవీన్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

<u>*నర్సంపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త*</u>



అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు గోవర్ధన్ అన్నారు.నర్సంపేటలోని సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో శనివారం అరుణోదయ జనరల్ కౌన్సిల్ నిర్వహించారు.ఈ సమావేశానికి అధ్యక్షతన అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు వేణు వహించారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు గోవర్ధన్ మాట్లాడుతూ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ప్రజల కోసం ప్రజాస్వామ్యం కోసం ఎన్నో రకాలుగా పేదల గాధలను గానం చేసి ప్రజలను ప్రజాస్వామ్యాన్ని చైతన్య పరచడంలో అరుణోదయ సాంస్కృతిక సమైఖ్య పని చేయడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా కానూరి వెంకటేశ్వర్లు, రామారావు, పాణిగ్రహీ లాంటి ఎంతో మంది కవులు కళాకారులు ప్రజల కోసం చైతన్యం చేయడంలో బుర్రకథలు, నాటకాలు, బాగోతం వేసి దొరల నుండి దోపిడి నుండి ఏ విధంగా ప్రజలు నష్టపోతున్నారని విషయాన్ని పాటల రూపంలో ఇలా చైతన్యం చేసి ప్రజల్ని దోపిడి వ్యవస్థ నుంచి వెలుగుల్లోకి తీసుకురావడం జరిగిందన్నారు.ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా డాక్టర్ జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శిగా రాచర్ల బాలరాజు, కోశాధికారిగా ఎలకంటి రాజేందర్లతో పాటు 8మందితో 80మందితో ఆహ్వాన సంఘమును ఏర్పాటు చేయడమైనది.ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి, పార్టీ జిల్లా నాయకులు బండి కోటీశ్వరులు, పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి పూలక్క, విద్యావంతుల డివిజన్ అధ్యక్షులు స్రామాతి మల్లేశం, జక్కుల తిరుపతి, గట్టి కృష్ణ, గుర్రం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో జెసిబితో గుర్రపు డెక్కన్ పిచ్చి మొక్కల తొలగింపు

<u>*నర్సంపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త*</u>

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 12వ వార్డు పటేల్ నగర్‌లో పెద్ద కాలువలో గుర్రపు డెక్క పిచ్చి మొక్కలు బాగా పెరగడంతో శుక్రవారం,శనివారం కురిసిన వర్షాలతో వరద స్తంభించి కాలువకు గండి పడటంతో 12వ వార్డు కౌన్సిలర్ ఎండి మహబూబ్ పాషా వెంటనే స్పందించి జెసిబితో గుర్రపు డెక్క పిచ్చి మొక్కలను తీసేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఏఈ, శానిటేషన్ ఇన్స్పెక్టర్ మరియు వార్డ్ ఆఫీసర్ పాల్గొన్నారు.




## మండలంలో చాలా రోజులకు కురిసిన భారీ వర్షం

**-మత్తడి పోస్తున్న ముగ్ధుంపురం చెరువు**

**-చెరువులకు, కుంటలకు జలకళ**

**-సంతోషం వ్యక్తం చేస్తున్న రైతన్నలు**

**-పలు గ్రామాల్లో కూలిన ఇండ్లు, దెబ్బతిన్న పంటలు**

<u>*చెన్నారావుపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త*</u>



ఈ ఏడాది వర్షాకాలం వర్షాలు కురిసేదెప్పుడు చెరువుల నిండేదెప్పుడు పంటలు పండుతాయో లేదో అని నిత్యం ఆందోళన చెందే రైతన్నలకు భారీ వర్షం కొండంత ధైర్యాన్ని ఇంచ్చిందని చెప్పవచ్చు వర్షాకాలం మొదలై రెండు నెలలు గడిచిన అనంతరం ఎడతెరిపి లేని భారీ వర్షం కురువడంతో జలాశయాలు నీటితో నిండుకున్నాయి. కాగా శుక్రవారం మధ్యాహ్నం మొదలైన వర్షం రాత్రంతా ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. అంతేగాక శనివారం సైతం మోస్తారు కుండపోత వర్షం నమోదైంది.

**-మత్తడి పోస్తున్న ముగ్ధుంపురం చెరువు....**

కాగా మండలంలోని ముగ్ధుంపురం ఊరచెరువు మత్తడిపోస్తుంది. అలాగే మండలంలో ఉన్నటువంటి ఇతర చెరువులు, కుంటలు నిండుకొని మత్తడి పోసేందుకు సమీపిస్తున్నాయి. అలాగే వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. కాగా మండలంలో 85.0 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైనట్లు రెవిన్యూ అధికారులు తెలిపారు.

**-సంతోషం వ్యక్తం చేస్తున్న రైతన్నలు....**

భారీ వర్షాలతో మండలంలో రైతన్నలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నడు లేని విధంగా ఈ ఏడాది వర్షాలు పడక చెరువులు కుంటలన్ని బోసిపోయి కనిపించాయి. కొన్ని గ్రామాల్లో వరి నాట్లు వేయక పంట పొలాలు బీల్లుగా మారిపోయాయి. కేవలం వ్యవసాయ బావుల వద్దే కాస్త పర్వలేదు అనిపించినా మిగతా చోట్ల కరువు చాయలే కనిపించాయి. దీంతో వర్షాలు పడుతాయో లేదో అని ఆందోళన చెందుతున్న రైతన్నలు రెండు రోజుల భారీ వర్షంతో ఖరీఫ్ పంటలకు ఇక డోకా లేదంటున్నారు.

**-పలు గ్రామాల్లో కూలిన ఇండ్లు....**

రెండు రోజులు కురిసిన భారీ వర్షాలతో మండలంలోని పలు గ్రామాల్లో ఇండ్లు నేలకూలాయి. జల్లి గ్రామంలోని పోచమ్మ కాలనీలో నూనె శంకర్, రాసమల్ల లచ్చుమ్మ, ఊట్ల పుషమ్మ, ఆకుతోట మల్లయ్య, ఎండి.రజాక్‌ల ఇండ్లు దెబ్బతిన్నాయని గ్రామస్తులు తెలిపారు. అలాగే మరికొన్ని గ్రామాల్లో సైతం ఇండ్లు పాక్షికంగా నేలకూలాయన్నారు. ప్రభుత్వం స్పందించి బాధితులను ఆదుకోవాలని ఎన్‌హెచ్‌ఆర్‌సి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్, జల్లి గ్రామస్తులు సముద్రాల బిక్షపతి, పొలిశెట్టి సతీష్, చాగంటి రమేష్, ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు యాట సుధాకర్, మేరుగు బాబు, అంబాల ప్రవీణ్‌లు అన్నారు. అలాగే జల్లి కాంగ్రెస్ గ్రామ పార్టీ అద్యక్షుడు బాదావత్ బాలునాయక్ నూనె శంకర్, పులుచేరు జంపయ్యలు కూలిన ఇండ్లను పరిశీలించి బాధితులను పరామర్శించారు.

**-భగవాన్‌తండాలో దెబ్బతిన్న పంటలు....**

భారీ వర్షాలతో మండలంలోని బాపునగర్ గ్రామశివారు పంటలు దెబ్బతిన్నాయని గ్రామ మాజీ సర్పంచ్ మాలోతు గుడి రామచంద్రు తెలిపారు. అలాగే ఎక్కువ మంది రైతులు నష్టపోయాయని రేకుల ఇండ్లు పూరిగుడిసెలు సైతం దెబ్బతిన్నాయని వారందరిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కౌన్సిలర్

<u>*నర్సంపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త*</u>



నర్సంపేట మున్సిపాలిటీ పట్టణంలోని పదో వార్డులో గల వివేకానంద కాలనీకి చెందినటువంటి శాఖాపురం కొమరమ్మ ఆకస్మిక మరణం పొందడంతో దిగ్భ్రాంతి వ్యక్తం చేసొన కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్ తదనంతరం కొమరమ్మ భౌతిక గాయానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులు కుమారుడు శాఖపురం గోపాల్, మల్లేషం మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 5వేల రూపాయలు ఆర్థిక సహాయం కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు ఎదురబోయిన రామాస్వామి, నాగిశెట్టి ప్రవీణ్, మామిడాల భిక్షపతి, ఆరెల్లి బాబు, ఎదురబోమిన నవీన్, పస్తం కృష్ణ, అరెపెల్లి కిరణ్, అయిలోని శ్రీనివాస్, కొల్లూరి లక్ష్మినారాయణ, రాయరాకుల శ్రీనివాస్, గుడికందుల సదానందం తదితరులు పాల్గొని సంతాపం తెలియజేశారు.

## కాలనీలలో మురికి నీరు వరద నీరును తొలగించి మౌలిక సదుపాయాలు కల్పించాలి

**-ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ**

<u>*నర్సంపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త*</u>



గత రాత్రి నుంచి కురుస్తున్న వర్షాల వల్ల పేదల కాలనీలో కారర్ మార్క్స్ కాలనీ ఇండ్లలోకి వరద నీరు మురికి నీరు చేరడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ పేదల కాలనీలను సందర్శించి అక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వంగల రాగసుధ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పట్టణ ప్రగతి పేరుతో పట్టణంలోని వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్న పేరుతో సెడ్ కాల్వల నిర్మాణం చేపట్టకుండా వల్లభ్‌నగర్, మల్లంపల్లి రోడ్డు నుంచి వచ్చే వరద నీటినంతటిని కూడా పేదల కారర్ మార్క్స్ కాలనీ వైపు మళ్లీంచడం జరిగిందని,అలా మళ్లీస్తే కాలనీకి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని నగర పంచాయతీ అధికారులను అడ్డేకోవడం జరిగిందని,పైప్‌లైనుల వేసి పైపులైన్ల ద్వారా మురికి నీటిని వరద నీటిని అంతటిని కూడా పెద్ద కాల్వవైపు మల్లి ఇస్తామని చెప్పేసి నగర పంచాయతీ అధికారులు హామీ ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్నాదని,వర్షం పడితే చాలు పేదల కాలనీలలోని ఇండ్లలోకి చెరువులను తలపించే విధంగా నీరు చేరుతుందని ఇంటి నుంచి బయటకు రాకుండా నిత్యావసరాలు కూడా తీసుకోచ్చుకోలేని పరిస్థితిలో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు డివిజన్ కమిటీ సభ్యురాలు జన్ను జమున, పార్టీ సభ్యులు సిరిపెల్లి సంపూర్ణ, గణిపాక బిందు, ఈసంపెల్లి కోమల, బాదావత్ లక్ష్మి, జన్న విమల, కాకి కోమల తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి



**భూపాలపల్లి, ఆగస్టు31, (ప్రభాతవార్త)**

భూపాలపల్లి సర్కిల్ పరిధిలో విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలను అందించటం కోసం చర్యలు తీసుకోవాలని ఆ శాఖ అధికారులను ఎస్ఈ మల్చూర్ నాయక్ ఆదేశించారు. శనివారం భూపాలపల్లి సర్కిల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డాటా బేస్ సమాచారం ఏ లోకేషన్లో అయితే ట్రాన్స్ఫార్మర్ ఫేయిల్ అయ్యే అవకాశం ఉన్న వాటిని తనిఖీ చేసి లోపాలను సవరించాలని, మరల ఫేయిల్ కాకుండా సత్వర చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటి వరకే చేపట్టిన యూనిక్ పోల్ నంబరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని, ఆలాగే మొబైల్ యాప్లో వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఎవరైతే కేబుల్, బ్రాడ్ బ్యాండ్ ఆపరేటర్లు తమ యొక్క కేబుల్లను విద్యుత్ స్తంబాలపై వేసుకుంటున్నారో వాటిని క్రమబద్ద పద్దతిలో సరిచేసి బ్రేక్డౌన్ పునరుద్దరించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూసుకోవాలని, అంతే కాకుండా కేబుల్ వైర్లు అస్తవ్యస్తంగా ఉండటం వలన వినియోగదారులు విద్యుత్ వైర్లకు బదులు కేబుల్ వైర్లకు తేడా తెలువక భయభ్రాంతులకు గురవుతున్నారని, కేబుల్ ఆపరేటర్లు వినియోగించే వైర్లను క్రమపద్దతిలో సరిచేసుకోవాలని, మరియు ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం పోల్ రెంటల్ చార్జీలను వసూలు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ సర్వీసులకు సంబందించిన పంపుసెట్లకు విద్యుత్ ఇవ్వటానికి అంచనాలు, వర్క్ ఆర్డర్లను త్వరగా మంజూరు చేసి 30 నుండి 45 రోజుల వ్యవధిలో కొత్త కనెక్షన్లను మంజూరు చేయాలని, పంట కోతల తర్వాత, యాసంగి సీజన్ మద్య కాలంలో పెండింగ్లో ఉన్న వ్యవసాయ కనెక్షన్లు అన్ని మంజూరు చేయాలని కోరారు. వినియోగదారుల బిల్లింగ్ ప్రక్రియ ఆర్ఆర్డిఏ పద్దతిలో గాని, ఓసిఆర్ పద్దతిలో గాని చేసి వీలైనంత వరకు మాన్యువల్ బిల్లింగ్ను తగ్గించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17 నుండి నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంలో ఎవరైనా అర్హత కలిగి ఉండి గృహజ్యోతి లబ్ది పొందని వినియోగదారులకు ప్రజాపాలనలో తమ ధరఖాస్తులు ఇవ్వడానికి అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడైనా విద్యుత్ మీటర్లు లేని వినియోగదారులు ఉన్నట్లయితే బిపిఎల్ వినియోగదారులు 500 వాట్ల కంటే వారి యొక్క లోడ్ తక్కువ ఉన్నట్లయితే 500 వాట్ల వరకు తగ్గిన చార్జీలు చెల్లించి కొత్త కనెక్షన్ పొందటానికి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఎస్ఈ మల్చూర్ నాయక్ ఆదేశించారు.




## అతిథి అధ్యాపకుల నియామకం కోసం ధరఖాస్తుల ఆహ్వానం

**భూపాలపల్లి, ఆగస్టు31, (ప్రభాతవార్త)**

తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో అతిథి అధ్యాపకుల నియామకం కోసం ఆసక్తి కలవారు ధరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ రమణారావు శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్, కంప్యూటర్ సైన్స్, ఫిజిక్స్, జంతుశాస్త్రంలో ఉత్తీర్ణత సాధించిన వారు సెప్టెంబర్ 3వ తారీఖు సాయంత్రం 4 గంటల లోగా ధరఖాస్తులను సమర్పించాలని కోరారు.

## ప్రపంచంలో అతిపెద్ద రాజకీయ పార్టీ బిజేపినే

**-రాష్ట్రంలో బిజేపి 50లక్షల సభ్యత్వం లక్ష్యంగా ముందుకు**

**-బిజేపి సభ్యత్వ ఇంచార్జ్ మల్కా మోహన్ రావు**

**కాటారం, ఆగష్టు 31, (ప్రభాతవార్త)**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మంథని అసెంబ్లీలోని కాటారం మండల బిజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమ కార్యశాలను శనివారం కాటారం మండలకేంద్రంలోని బిజేపి పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. బిజేపి కాటారం మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో 8800002024మిస్డ్ కాల్ పద్దతి ద్వారా సభ్యత్వ నమోదు గురించి వివరించారు. కార్యక్రమంలో మంథని అసెంబ్లీ కన్వీనర్, సభ్యత్వ ఇంచార్జ్ మల్కా మోహన్ రావు, రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి మాట్లాడుతూ..ప్రపంచంలో అతిపెద్ద రాజకీయ పార్టీ బిజేపి అని, రాష్ట్రంలో 50లక్షల సభ్యతనం లక్ష్యంగా ఉన్నామని, కాటారం మండలంలో కూడా ప్రతి గ్రామగ్రామానా పార్టీ సభ్యత్వ కార్యక్రమను ముందుకు తీసుకెళ్లాలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సాధించే విధంగా కృషి చేయాలని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపడుకుంటాం అని అన్నారు. తెరాస పని అయిపోయిందని, కాంగ్రెస్కు ప్రత్యామ్నాయం బిజేపి అని సభ్యత్వ కార్యక్రమని వజియవంతం చేయాలని పిలుపునిచ్చారు. సభ్యత్వంకి మండల కన్వీనర్గా మంత్రి సునీల్, కో-కన్వీనర్గా అజ్మీరా వేణు నాయక్, తోడె శ్రీనివాస్ రెడ్డిలను నియమించారు. కార్యక్రమంలో వారితో పాటు కాటారం మండల ఇంచార్జ్ పిల్‌మరి సంపత్, ఫిలీం సెన్సార్ బోర్డు మెంబర్ దుర్గం తిరుపతి, బిజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగే రంజిత్ కుమార్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూసాల రాజేంద్రప్రసాద్, మండల ఉపాధ్యక్షులు పర్తిరెడ్డి హన్మయ్య, బిజేవైఎం మండల అధ్యక్షుడు బొడ్డు శివకుమార్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు జిల్లెల శ్రీశైలం, మండల కార్యదర్శి వేముల లింగయ్య, మండల కార్యదర్శి బొంతల రవీందర్, మహాముత్తారం ప్రధాన కార్దయర్శి పశువుల శివ, బీర్ల బాపురెడ్డి, ఆత్మూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## 16వ వార్డులో మొక్కల పంపిణీ

**భూపాలపల్లి, ఆగస్టు31, (ప్రభాతవార్త)**



హరితహారం కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 16వ వార్డు రాంనగర్, సుభాస్‌కాలనీలో ఇంటింటికి చెట్ల పంపిణీ కార్యక్రమంను కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ ఆద్వర్యంలో శనివారం చేపట్టారు. కాలనీలలోని ప్రతి ఇంటికి మొక్కలను అందజేసి నాటి సంరక్షించాలని కోరారు. ఆర్పీ మమత, టీఎల్ఎఫ్ఎఫ్ అధ్యక్షురాలు అనిత, వార్డు కమిటీ సభ్యులు, కార్యదర్శులు బొల్లం కుమారస్వామి, ఉడుత యాకయ్య, సముద్రాల అజయ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహితకు సన్మానం

**భూపాలపల్లి, ఆగస్టు31, (ప్రభాతవార్త)**



తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆద్వర్యంలో ఆగస్టు 15న ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన ఉద్యోగులను శనివారం ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా ఆగస్టు 15న ఉత్తమ ఉద్యోగిగా ఎంపికై సన్మానం పొందిన భూపాలపల్లి ఎస్ఐ సంధ్యారాణి మేడంను నేత వస్త్రం, మార్కండేయ మహర్షి మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పిట్ట ఉమాదేవి, జిల్లా కోశాధికారి వంగ కుమారస్వామి, ఉపాధ్యక్షులు కుసుమ సుధాకర్, దుంప రాజు, కార్యనిర్వాహక కార్యదర్శి శకుంతలాదేవి, దాసి విశ్వనాథం, కందకట్ల రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కోల్‌కట్టర్‌కు ఘన సన్మానం చేసిన టీబీజీకేఎస్ నాయకులు

**భూపాలపల్లి, ఆగస్టు31, (ప్రభాతవార్త)**



భూపాల పల్లి ఏరియాలోని కేటికే 1వ గని ఆవరణలో కోల్‌కట్టర్ ఎల్లయ్య శనివారం పదవి విరమణ చేయగా టీబీజీకేఎస్ ఫిట్ కమిటీ ఆద్వర్యంలో ఫిట్ సెక్రటరి అన్నాడి మల్లారెడ్డి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గండ్ర మొగిలి, బిరుదు శ్రీను, మిరుపాల నర్సింగరావు, ఆకుల కిషన్, గువ్వల శంకర్, కలువల రమేష్, గద్దం రమేష్, గుడికందుల మొగిలి, రేణుకుంట్ల రాజమౌళి, యాల్ల రాంరెడ్డి, సెగ్గెం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి స్పోర్ట్స్ కమిటీ నియామకం

**భూపాలపల్లి, ఆగస్టు31, (ప్రభాతవార్త)**



భూపాలపల్లి ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఈ ఆర్థిక సంవత్సరంకు గాను స్పోర్ట్స్ కమిటీని ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీభ్‌హుస్సేన్ నియమించారు. శనివారం కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సమావేశంలో కమిటిని ప్రకటించారు. ప్రసిడెంట్‌గా సయ్యద్ హబీభ్‌హుస్సేన్, వైస్ ప్రసిడెంట్‌గా టి వెంకట్రామిరెడ్డి, చీఫ్ కో ఆర్డినేటర్‌గా కే మారుతి, గౌరవ కార్యదర్శి పి శ్రావన్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వర్ప శ్రీనివాస్, కో ఆర్డినేటర్‌గా వై తిరుమల్‌ను నియమించారు. వివిధ క్రీడలకు కెప్టెన్లను నియమించారు. జనరల్ కెప్టెన్‌గా పాక శ్రీనివాస్, ఫుట్‌బాల్‌కు టి పురుషోత్తం, హాకీ సిహెచ్ ప్రసాద్, క్రికెట్ సిహెచ్ శ్రావన్‌కుమార్, కబడ్డి బి గణేష్, వాలిబాల్ బి నాగరాజు, బాల్‌బాడ్మింటన్ ఎస్ శ్రీనివాస్, బాస్కెట్‌బాల్ కే చంద్రశేఖర్, లాన్ టెన్నిస్ పి శ్రీరాములు, క్యారమ్స్ ఎండి అఫ్జల్, చెస్ జి రాజ్‌కుమార్, టేబుల్ టెన్నిస్ ఏ శ్రీనివాస్, షటిల్ బాడ్మింటన్ జి శ్రీనివాస్, పవర్ లిఫ్టింగ్ కే సమ్మయ్య, కల్చరల్ అడిచర్ల శ్రీనివాస్, స్విమ్మింగ్ కేరాజమౌళి, అథ్లేటిక్స్ జే లక్ష్మయ్య, ఉమన్ రిప్రజెంటేటివ్ ఎం ఉదయశ్రీలను నియమించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం వెంకట్రామిరెడ్డి, పర్సనల్ మేనేజర్ మారుతి, సీనియర్ పీఓ శ్రావన్‌కుమార్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ వర్ప శ్రీనివాస్, సేవా కో ఆర్డినేటర్ కే ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ కార్మికునికి సన్మానం

**భూపాలపల్లి, ఆగస్టు31, (ప్రభాతవార్త)**

భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఆవరణలో ఉద్యోగ విరమణ చేసిన కార్మిక కుటుంబాన్ని శనివారం ఏఐటియుసి ఆద్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ట్రామర్ పానుగంటి పైడయ్యను ఏఐటియుసి ఫిట్ కార్యదర్శి దోర్నాల తిరుపతి ఆద్వర్యంలో శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి ఆసీఫ్‌పాషా, ఆంజనేయులు, ప్రకాష్, తిరుపతిరెడ్డి, కుమారస్వామి, నాగేంద్రబాబు, సత్తి, చల్ల తిరుపతిరెడ్డి, టి రమేష్, కొండపల్లి శ్రీనివాస్, భీమ చుక్కన్న, సమ్మిరెడ్డి, బెల్లం శ్రీనివాస్, ఓ రాజు తదితరులు పాల్గొన్నారు.



## జయశంకర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**చిట్యాల, ఆగష్టు 31, (ప్రభాతవార్త)**



మండలకేంద్ర శివారు వెంకట్రావుపల్లి(సి) గ్రామానికి చెందిన మృతుడు బండి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఛైర్మన్ అయిలి మారుతి శనివారం పరామర్శించారు. అనంతరం రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ బాధ్యులు సంబరాతి పోషన్న, లావుడ్య రాజు నాయక్, జెట్టి రమేష్, నేర్పాటి అశోక్, తదితరులు ఉన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## -మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి

మరిపెడ,ఆగస్టు31,(ప్రభాతవార్త)

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మరిపెడ మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి, ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ రవిలు అన్నారు. శనివారం మున్సిపాలిటి కేంద్రంలో ఉన్న టిజిడబ్ల్యూఆర్ఎస్, బాలికల జూనియర్ కళాశాలను మండల రాపిడ్ రెస్పాన్స్ టీం స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణమూర్తి, వైద్యాధికారి రవి, ఎంపిడిఓ విజయ, కమిషనర్ వెంకటస్వామి, ఎంపిఓ, వార్డు ఆఫీసర్లతో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ పరిసరాలను, మరుగుదొడ్లు, కిచెన్, డైనింగ్‌హాల్, వాటర్‌ప్లాంట్, స్టోర్ రూంను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి



సీజనల్ వ్యాదుల పట్ల అవగాహన కల్పించారు. జ్వరాలు ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సంప్రదించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని అబ్బాయిపాలెం, వీరారం, బాబోజిగూడెం, దేశ్యతండా, సెయింట్ అగస్టీన్ స్కూల్, ప్రభుత్వ బిసి హాస్టల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి 270మందిని పరిక్షించి మందులు పంపిణీ చేయ డం జరిగింద న్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాదు లు దరిచేరకుండా ప్రతి ఒక్కరు కాచివల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలన్నారు. భోజనం చేసే ముందు కాళ్లు,చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సోమ్లనాయక్, డాక్టర్ స్వామి, డాక్టర్ సౌజన్య, సూపర్‌వైజర్ ఆచార్యులు, తరణి, సరళ, శ్రీదేవి, చంద్రకళ, విజయ, శ్రీలత, స్వప్న, కీర్తి, అశ్విని, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న రైతుభరోసా కార్యక్రమం

బయ్యారం,ఆగస్టు31,(ప్రభాతవార్త)



రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫి కాని రైతులకు రైతుభరోసా ప్రత్యేక యాప్ ద్వారా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సర్వే నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా శనివారం జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, మహబూబాబాద్ డివిజన్ ఏడిఏ శ్రీనివాసరావు, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ మరియన్నలతో కలసి రైతుభరోసా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో వారు మాట్లాడుతూ రెండు లక్షలు రుణమాఫి కాని వారు, రేషన్‌కార్డు లేని వారిని రైతుభరోసా యాప్ ద్వారా ప్రత్యేక తనిఖీ నిర్వహిస్తున్నామన్నారు. ఎవో లాగిన్‌లో ఉన్న రైతుల జాబితాలో పేర్లు ఉన్నవారికి ఒకరోజు ముందుగా సమాచారం ఇప్పించి ప్రత్యేక యాప్ ద్వారా ఫోటో దింపడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రైతులు ఆయిల్‌ఫామ్ సాగుపై ప్రత్యేక దృష్టి పెట్టి అధిక లాభాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎవో శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి రాంజి, ఏఈవోలు తేజస్వి, రచన, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

## -గార్ల,బయ్యారం సిఐ రవికుమార్

బయ్యారం,ఆగస్టు31,(ప్రభాతవార్త)

గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు శాంతియుత వాతారణంలో జరుపుకోవాలని గార్ల, బయ్యారం సిఐ రవికుమార్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణేష్ మండప నిర్వహకులు పోలీస్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. తెలంగాణ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తద్వారా పోలీసులు ఆన్‌లైన్‌లో అనుమతులు అందజేస్తారన్నారు. మండపంలో ఉత్సవకమిటీ సభ్యుల వివరాలతో కూడిన ఫ్లెక్సీని ఏర్పాటు చేయాలన్నారు. సుప్రింకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలన్నారు. మండపాల్లో డిజేలు వినియోగించరాదని, అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకుంటే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బయ్యారం, గార్ల ఎస్సైలు తిరుపతి, జీనత్‌కుమార్‌లు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలల నూతన కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ రూరల్,ఆగస్టు31,(ప్రభాతవార్త)



జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల నూతన కమిటీని శనివారం స్థానిక బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రిన్సిపల్స్ సంఘం రాష్ట్ర నాయకులు ధర్మేంద్ర, ఎన్నికల అధికారి శ్రీనివాస్‌ల సమక్షంలో ఎన్నుకున్న కమిటీలో మహబూబాబాద్ జిల్లా నూతన అధ్యక్షునిగా పొక్కుల సదానందం, ఉపాధ్యక్షులుగా రాగం పరుశురాములు, ప్రధాన కార్యదర్శిగా బానోత్ వెంకన్న, సంయుక్త కార్యదర్శిగా శ్రీనివాస్‌రెడ్డి, ట్రెజరర్‌గా అజీజ్ బేగ్ మీర్జా, మహిళా కార్యదర్శిగా రాజకుమారిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం సంఘం నూతన అధ్యక్షుడు పొక్కుల సదానందం మాట్లాడుతూ ప్రజాభాగస్వామ్య కళాశాలల అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధిస్తున్నారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలలో చేర్పించి వారి భవిష్యత్తుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి మదార్, జి.జె.ఎల్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి బాబురావు, వీరస్వామి, జిజేఎల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గండమల్ల మధు, ఠాకుర్, శ్రీధర్‌సింగ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించాలి

మహబూబాబాద్ రూరల్,ఆగస్టు31,(ప్రభాతవార్త)



విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలనై అవగాహన కల్పించాలని కాకతీయ యూనివర్సిటి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ తెలిపారు. శనివారం స్థానిక నలంద డిగ్రీ కళాశాలను సందర్శించి కళాశాలలో ఎన్ఎస్ఎస్ నిర్వహించిన కార్యక్రమాలను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 30లోపు విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, మదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించాలన్నారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో శ్రమదానం, పచ్చదనం, ఆరోగ్యం, అక్షరాస్యత తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని దేశంపట్ల అంకితభావంతో సమాజసేవ చేస్తూ ఆదర్శంగా నిలువాలని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీపాల్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ కె.బి శంకర్, పారామెడికల్ కాలేజి ఇంచార్జ్ కృష్ణారావు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

**మహబూబాబాద్ వార్త**

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

# సిపిఎస్ విమోచన దినాన్ని విజయవంతం చేయాలి

## -మున్సిపల్ సెంట్రల్ ఫోరం జిల్లా అధ్యక్షుడు రమేష్

మహబూబాబాద్,ఆగస్టు31,(ప్రభాతవార్త)

తెలంగాణ మున్సిపల్ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం ఆదేశాల మేరకు నేడు జిల్లాలో తలపెట్టిన సిపిఎస్ విమోచన దినంగా పాటించి నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని మున్సిపల్ సెంట్రల్ ఫోరం జిల్లా అధ్యక్షుడు సింగు రమేష్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఒకటే సర్వీస్ ఒకటే పెన్షన్ విధానంతో ముందుకు వెళ్తున్నామన్నారు. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఆయన కోరారు. ఉదయం 10గంటలకు బైక్‌ర్యాలీ ఉంటుందని తెలిపారు. సిపిఎస్ అంతానికి అందరం కలసికట్టుగా నడుం బిగించాలని కోరారు.

# రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ కార్యదర్శిని కలసిన ఎంపి బలరాంనాయక్

మహబూబాబాద్,ఆగస్టు31,(ప్రభాతవార్త)



రాష్ట్ర సోసల్ వెల్ఫేర్ కార్యదర్శిని హైద్రాబాద్‌లో శనివారం మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాంనాయక్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్‌లో ఉన్నటువంటి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ఉన్న సీట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థుల సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.

# వడ్డెరలను ఎస్టి జాబితాలో చేర్చాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు31,(ప్రభాతవార్త)

వడ్డెర కులస్తులను ఎస్టి జాబితాలో చేర్చాలని వడ్డెరసంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గుంజె హన్మంతు కోరారు. శనివారం 72వ సంచార జాతుల విముక్తి దినోత్సవం సందర్భంగా స్థానిక బి.టి.ఆర్ నగర్‌లో జిల్లా అధ్యక్షుడు సంపంగి రామచంద్రు ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77సంవత్సరాలు గడిచిన దేశంలో కొన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛలేదన్నారు. శ్రమశక్తిని నమ్ముకొని జీవనం కొనసాగించే వారు అధికంగా ఉన్నారని అందులో వడ్డెర కులస్తులు అగ్రభాగాన ఉన్నారన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందడం లేదని వడ్డెరలను కేవలం ఓటుబ్యాంకుగానే చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డెర కులస్తులు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వాలు ఆర్థికంగా, రాజకీయంగా చేయూతనందించాలని కోరారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రత్యేక రిజర్వేషన్ ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపు రాందాసు, శ్రీనివాస్, ఎల్లయ్య, వెంకటమల్లు, వెంకన్న, చిరంజీవి, మల్లికంబ, ఐలయ్య, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## మానుకోటను హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించాలి

మరిపెడ,ఆగష్టు31,ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా వ్యాదులు, విషజ్వరాలు ప్రబలి ప్రజలు రోగాలు బారిన పడుతున్నారని ప్రభుత్వం నివారణ చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైందని వెంటనే మహబూబాబాద్ జిల్లాను హెల్త్ ఎమర్జెన్సీ గా ప్రకటించాలని సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అలువాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మున్సిపాలిటి కేంద్రంలో ఏర్పాటు చేసిన జనరల్‌బాడి సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో రోగులకు సరైన బెడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలను రక్షించాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయని దీంతో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, విష జ్వరాలు పెరిగే అవకాశం ఉందని వెంటనే ప్రభుత్వం అప్రమత్తంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని పల్లెదావఖానాల్లో సగానికి పైగా వైద్యులు లేరని కేవలం మందులు పంపిణీ చేసే కేంద్రాలుగా ఉన్నాయని మండిపడ్డారు. గ్రామపంచాయతీలకు కార్యదర్శులను బాధ్యులుగా చేసి పరిపాలన వ్యవస్థకు నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. గ్రామాల్లో కనిస మౌళిక సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే జిల్లా మొత్తాన్ని హెల్త్ ఎమర్జెన్సీ గా ప్రకటించి వైద్యసేవలను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి దుండి వీరన్న, నాయకులు వెంకన్న, రాజన్న, మధుసూదన్, శ్రీనివాస్‌రెడ్డి, ఉప్పలయ్య, షరీఫ్, దుర్గయ్య, రాజశేఖర్, వెంకన్న, సోమయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మూత్రశాలలు వినియోగంలోకి తేవాలి


నెల్లికుదురు,ఆగష్టు 31, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని భస్టాండ్‌లో మూత్రశాలలు నిర్మాణం చేసి,సదుపాయాలు కల్పించకపోవడంతో నిరుపయోగంగా ఉన్న మూత్రశాలలను ప్రయాణీకుల సౌకర్యంకోసం తక్షణమే వినియోగంలోకి తేవాలని సిఐటియు మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ..నెల్లికుదురు మండల కేంద్రంలో భస్టాండ్ ప్రారంభం నుండి నేటి వరకు ఏనాడు మూత్రశాలలు వాడుకోవడానికి అందుబాటులో లేవన్నారు. దీనితో పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉన్న ఖాళీస్ధలంలో ప్రయాణీకులు మూత్ర విసర్జన చేస్తుండటంతో అటు విద్యార్ధులకు,ఇటు ప్రయాణీకులకు ఇబ్బందిగా మారిందని ,ప్రస్తుతం వర్షాకాలం కావడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా భస్టాండ్‌లోని మూత్రశాలల్లో నీటివసతి వంటి మౌళిక సదుపాయాలను కల్పించి ప్రయాణీకుల ఇబ్బందులను తీర్చాలని లేని పక్షంలో భస్టాండ్‌లో ప్రయాణీకులతో ఆందోళన కార్యక్రమం చేపట్టాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దండంపల్లి సైదులు,జమ్ముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జేవివి మండల కమిటీ ఎన్నిక

ఇనుగుర్తి,ఆగష్టు 31, ప్రభాతవార్త



మండల కేంద్రంలో జనవిజ్ఞాన వేదిక(జేవివి) మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాకాంతం తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని వద్దిరాజు మెమోరియల్ పార్కులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నికైన కార్యవర్గం వివరాలు ఇలా ఉన్నాయి.. మండల అధ్యక్షులుగా దార్ల బాస్కర్,గౌరవ అధ్యక్షులుగా కట్టయ్య,గంజి వీరేందర్‌రెడ్డి,ఉపాధ్యక్షులుగా ఎ యాకయ్య,ఎం అజయ్,ఎ చందు,ప్రధాన కార్యదర్శిగా కవిత,సహాయ కార్యదర్శిగా మహేందర్‌రెడ్డి, మోహన్‌నాయక్, ప్రవీణ్‌కుమార్,కోశాధికారిగా ప్రశాంత్ ,చెకుముకి కన్వీనర్‌గా చంద్రమోహన్‌లతోపాటు పలువురు ఎంపికైనట్లు తెలిపారు.

## వాటర్‌ప్లాంట్‌కు భూమి పూజ



దంతాలపల్లి,ఆగష్టు 31, ప్రభాతవార్త

మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శనివారం కమిటీ చైర్మెన్,హైకోర్టు అడ్వకెట్ జెట్టి ఆజాద్ చంద్రశేఖర్ చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదంర్భంగా చైర్మెన్ ఆజాద్ చంద్రశేఖర్ మాట్లాడుతూ..గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే గ్రామాభివృద్ధి కమిటీ (విడిసి) లక్ష్యమని,గ్రామంలో ఇప్పటికే విడిసి ద్వార గ్రామ అభివృద్ధిలో బాగంగా ఎన్నో కాఆర్యక్రమాలు చేపట్టడమే కాకుండా,రాష్ట్రంలో ఎక్కడలేని విదంగా మొదటిసారిగా 680ఓటరు కార్డులను సవరణ చేసిన ఏకైక గ్రామం బీరిశెట్టిగూడెం గ్రామంగా నిలిచిందన్నారు. రాబోవు రోజుల్లో మరో గంగదేవిపల్లి వంటి ఆదర్శవంతమైన గ్రామంగా తమ గ్రామాన్ని తీర్చిదద్దుతామరని తెలయచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి తృతీయ వార్షికోత్సవం

ఇనుగుర్తి,ఆగష్టు 31, ప్రభాతవార్త



మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో బొడ్రాయి తృతీయ వార్షికోత్స వంను మాజీ సర్పంచ్ మామిడి శోభన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని పాడిపంటలు సమృద్దిగా పండాలని,గ్రామప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్య శోభన్‌బాబు మాలతి దంపతులు,మాలోతు మంగ్యానాయక్,మాజీ ఎంపిటీసి మంజులమంగ్యానాయక్,మద్దికుంట వెంకన్న,భూక్య సుమన్,మలిశెట్టి శోభన్,తోట బుచ్చయ్యలతోపాటు పలువురు పాల్గొన్నారు.


## ఇండియన్ బ్యాంకులో రైతుల నిరసన

చిన్నగూడూరు,ఆగష్టు31,ప్రభాతవార్త

మండలంలోని జయ్యారం గ్రామంలోని ఇండియన్ బ్యాంకులో శనివారం ఎల్లంపేట గ్రామానికి చెందిన రైతులు బ్యాంకు అధికారుల ఎదుట నిరసనకు దిగారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు మూడు దఫాలుగా రెండు లక్షల రుణమాఫి చేయగా ఇండియన్ బ్యాంకులో లక్షన్నర వరకు కూడా రుణమాఫి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారుల వద్దకు వెళితే బ్యాంకు వెళ్లాలని చెబుతున్నారని బ్యాంకుకు వెళ్తే అధికారులు సరైన సమాదానం చెప్పడం లేదని రైతులు ఆరోపించారు. ప్రభుత్వం రుణమాపి కాని వారికి సర్వే చేస్తున్నామని చెబుతూన్నరని ఇంతవరకు తమ దగ్గరకు ఏ అధికారి రాలేదని వారు తెలిపారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని తమకు రుణమాఫి అమలయ్యేలా చూడాలని వారు కోరుతున్నారు. గండి బాబు, శ్రీరాములు, సాయిబాబా, రామనాథం, గోవర్ధన్, మల్లయ్య, బుచ్చయ్య, లింగయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు లాభసాటి పంటలను సాగుచేయాలి

గార్ల, ఆగష్టు31 ప్రభాతవార్త:



ఆయిల్‌ఫాం పంటలకు ప్రభుత్వం రాయితీలను అందిస్తుందని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లాభసాటి పంటలను సాగుచేయాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల రైతులకు సూచించారు. రుణమాఫి పథకంలో భాగంగా రేషన్‌కార్డులు లేనివారి ప్యామిలి గ్రూపింగ్ చేసే విధానాన్ని గార్లలో జిల్లా ఉద్యానఅధికారి మరియన్న, డివిజన్ వ్యవసాయ అధికారి ఎ.శ్రీనివాస్,లతో కలిసి పరిశీలించారు. ఈసందర్బంగ ఆమే మాట్లాడుతు ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్‌కార్డులు లేని రైతులు వారి యొక్క ఫ్యామిలి గ్రూపియింగ్ చేసుకోవాలని, అర్హులైన ప్రతిరైతు రైతు ఆందోళన చెందరాదని వ్యవసాయ అధికారులు గ్రూపింగ్ చేస్తారన్నారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు, విస్థరణ అధికారులు కిరణ్, మేఘన, పూజిత, తదితరులున్నారు.

# తొర్రూరు వార్త

## స్వామివారి ఆలయంలో ఘనంగా తిరుప్పావడసేవా

నర్సింహులపేట,ఆగష్టు 31, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రీ పర్వతంపై వెలిసిన శ్రీవెంకటేశ్వరస్వామి సమేత పద్మావతి అలివేలు మంగమ్మ ఆలయంలో మొట్టమొదటి సారిగా తిరుప్పావడసేవా(అన్న కూటోతవం) కార్యక్రమం శ్రావణమాసంలోని ఆకరి శనివారం రోజున అత్యంత వైభోవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి కారి వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు నందనాచార్యులు,రాంబాబు చార్యులు వేదమంత్రోచరణాల మద్య ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి,స్వామివారికి చెక్కర పొంగలితోపాటు పలురకాల తీర్ధప్రసాదాలు తయారుచేసి,స్వామివారి మూలవిరాట్,అమ్మవార్ల ఉత్స వ విగ్రహాలకు పలు రకాల పూల,తులసి మాలలతో ఆలంకరించి తిరుప్పావడసేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా దేవాదాయ ధర్మదాయ శాఖ జిల్లా పరిశీలకులు నందనం కవిత,తహశీల్దార్ చప్పిడి నాగరాజు,నాయి బ్రాహ్మనసంఘం మండల అధ్యక్షులు ఎరనాగి రమేష్,అర్ఐ అఖిల్,ఆలయ జూనియర్ అసిస్టెంట్ మార్కు శేఖర్,ఆలయ సిబ్బంది,భక్తులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్,ఆగష్టు31,ప్రభాతవార్త

భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేశామని ఆపదలో ఉన్న వారు 7995074803 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన టెలికాన్ఫరెన్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 51వరద ప్రభావిత సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించామని ఆయా ప్రాంతాల్లో సంబందిత సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని అధికారులు హెడ్ క్వార్టర్స్ మెంటైన్ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కంట్రోల్ రూంలో సిబ్బంది షిప్టుల ప్రకారం 24గంటలు అందుబాటులో ఉంటారని భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడినా కంట్రోల్ రూం నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. ప్రతినిత్యం ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సి పల్ అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేసి భారీ వర్షాల కారణంగా ఎలాంటి ఆస్తి,ప్రాణ నష్టం జరుగకుండా చూసుకోవాలన్నారు.

## గిరిజనుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-ఎమ్మెల్యే మురళీనాయక్**

మహబూబాబాద్,ఆగష్టు31,ప్రభాతవార్త

రాష్ట్రంలోని గిరిజనుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. శనివారం హైద్రాబాద్‌లోని మసాబ్‌ట్యాంక్ వద్ద ట్రైకార్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటూ ముందుకు వెళ్తుందన్నారు. ఎప్పటికప్పుడు సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తూ అధికారుల నుండి సలహాలు, సూచనలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గిరిజనులకు కావాల్సిన మౌళిక సౌకర్యాలు ఏర్పాటు చేసిన మానిటరింగ్ చేస్తూ ఉంటే అభివృద్ధి దానంతట అదే జరుగుతుందన్నారు.



# జలపాతానికి జలకళ

గూడూరు, ఆగస్టు 31, (ప్రభాతవార్త)

మండలంలోని సీతానాగారం శివారు కొమ్ములవంచ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఉన్న భీమునిపాదం జలపాతం జలకళ సంతరించుకుంది. ఉధృతంగా వరవళ్లు తొక్కుతోంది. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షం వల్ల వరదనీటి తాకిడి పెరగడంతో జలపాతం ఉధృతి కూడా పెరిగింది. ఈసారి వర్షాకాలం ప్రారంభం నుండి భారీ వర్షాలు కురవకపోవడంతో జలపాతం ఉరవడి కూడా సాధారణ స్థితిలో ఉంది. అయినప్పటికీ సందర్శకుల తాకిడి ఎప్పటిలాగే కొనసాగుతుండడంతో సెలవు దినాల్లో ఆ ప్రాంతం సందడిగా మారుతున్నది. భారీ వర్షాలు కురుస్తుండడంతో శనివారం జలపాతం ఉరవడి ఈ విధంగా ఉంది. పాల నురగలా జాలువారుతున్న



జలపాతం నీటి అందాలు ఆకట్టుకునేలా ఉన్నాయి. ఆగకుండా కురుస్తున్న వర్షంతో పాటు శనివారం పనిదినం కావడంతో భీమునిపాదం వద్ద సందర్శకుల తాకిడి మాత్రం కనిపించలేదు. అయితే ఆదివారం సందర్శకులు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశం లేకపోలేదని ఎడిసి వాచర్లు అన్నారు.




# భారీవర్షాలతో అన్నదాత కళ్లల్లో ఆనందం

గూడూరు, ఆగస్టు 31, (ప్రభాతవార్త)

అల్పపీడన ద్రోణి కారణంగా రెండు రోజులుగా వర్షాలు విస్తృతంగా కురుస్తుండడంతో అన్నదాత కళ్లల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. తొలకరి ప్రారంభం నుండి కనీసం సాధారణ వర్షపాతం కూడా నమోదు కాకపోవడంతో వరిసాగు ప్రక్రియ కూడా మండలంలో ఆలస్యంగా ప్రారంభమైంది. ఈనెలారంభం నుండి అప్పుడప్పుడు ఓ మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసిన కారణంగా చెరువులు, కుంటల్లో నీటి సామర్థ్యం కొంతమేర పెరిగింది. అందుబాటులో ఉన్న నీటిని వినియోగించుకొని చాలా చోట్ల రైతులు వరి నాట్లు వేసుకొని తిరిగి వర్షాల కొరకు ఎదురుచూపులు మొదలు పెట్టారు. వరుణుడి కరుణ కొరకు పూజలు, వనభోజనాలు, ఉయ్యాల పాటలు, హోమాలు, అర్చనలు నిర్వహించారు. వీరి వేడుకోళ్లకు వరుణుడు కరుణించాడా అన్నట్లుగా బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వరద నీటి ప్రవాహం పెరిగింది. దీంతో చెరువులు, కుంటల్లోకి భారీగా నీరు చేరుకోగా వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కొన్ని చిన్నచిన్న కుంటలు అలుగులు కూడా పోస్తున్నాయి. రోడ్లపై ఉన్న లోలెవల్ కాజ్‌వేలు కూడా పొంగి ప్రవహిస్తుండడంతో కొన్ని చోట్ల ఆయా మార్గాల్లో రాకపోకలకు కొంత




అంతరాయం ఏర్పడింది. మండలంలోని రాళ్లవాగు, పాకాలవాగు, వట్టెవాగుల ప్రవాహ ఉధృతి పెరిగింది. గూడూరు శివారులో పాకాల వాగు శనివారం ఉదయం నుండి క్రమంగా ప్రవాహ ఉధృతి పెరగగా మధ్యాహ్నం వరకు స్వల్పంగా వంతెనపై నుండి కూడా నీరు ప్రవహించింది. దీంతో పోలీసులతో సహా అప్రమత్తమైన అధికార యంత్రాంగం వాగు ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అవసరమైన చర్యలు చేపట్టింది. ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తన సిబ్బందితో కలిసి పాకాలవాగు వంతెనను సందర్శించి వంతెనపై నుండి రాకపోకలు సాగించకుండా బారికేడ్లు అడ్డంగా పెట్టి సిబ్బందిని కాపలాగా ఉంచారు. శనివారం ఉదయం వరకు మండలంలో 7.2 సెం.మీ. వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

## జెవివి జిల్లా మహాసభకు తరలిరావాలి

కేసముద్రం, ఆగస్టు 31, (ప్రభాతవార్త)

మహబూబాబాద్‌లోని ఐఎంఎ హాల్‌లో సెప్టెంబర్ 1న నిర్వహిస్తున్న జన విజ్ఞాన వేదిక జిల్లా మహాసభలకు జిల్లాలోని సైన్స్ అభిమానులు, జెవివి సభ్యులు పెద్దెత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆ సంస్థ జిల్లా ఉపాధ్యక్షుడు చిర్ర యాకాంతంగౌడ్ విజ్ఞప్తి చేసారు. ప్రజల్లో శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించే దిశగా ప్రజల కోసం సైన్స్-ప్రగతి కోసం సైన్స్ అనే నినాదంతో ముందుకు వెళుతున్న జన విజ్ఞాన వేదికకు పూర్తి మద్దతుని వ్వాలని కోరారు. ఈ మహాసభలకు వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రొఫెసర్లు, డాక్టర్లు, మేధావులు, విద్యావంతులు హాజరై తమ విలువైన సందేశాలనివ్వనున్నారన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థికసాయం

కేసముద్రం, ఆగస్టు 31, (ప్రభాతవార్త)

మండలంలోని సబ్‌స్టేషన్‌తండాకు చెందిన నిరుపేద బానోతు హూన్య శనివారం అనారోగ్యంతో మృతి చెందగా అదేతండాకు చెందిన బాదావత్ పవన్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అతని అంత్యక్రియల నిర్వహణ కొరకు తనవంతు సాయంగా కుటుంబ సభ్యులకు రూ.15వేలు అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నాడు. నిరుపేద కుటుంబాల వారికి ఎలాంటి కష్ట వచ్చినా ఆదుకోవడానికి తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానన్నారు. హూన్య అంత్యక్రియల్లో పలువురు తండావాసులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ



కేసముద్రం, ఆగస్టు 31, (ప్రభాతవార్త)

మండలంలోని విలేజ్ కేసముద్రం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దివంగత ఉపాధ్యాయుడు అక్కర బ్రహ్మయ్య జ్ఞాపకార్థం అతని కూతురు ఉమాదేవి, కుమారుడు నగేష్‌ల ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులతో పాటు ఇతర వస్తువులను పంపిణీ చేసారు. ఈమేరకు శనివారం ఆ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు రూ.30వేల విలువ గల మాట్స్, టైలు, బెల్టులు, ఐడి కార్డులు, బ్యాగులు ఉచితంగా అందజేసారు. ఈ సందర్భంగా నోడల్ హెచ్ఎం జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించడం జరుగుతుందని, తమ పిల్లలను వారి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేందర్, భాస్కర్, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన మాజీ ఎంపిపి

గూడూరు, ఆగస్టు 31, (ప్రభాతవార్త)



మండలంలోని రెండు ప్రాంతాల్లో వివిధ కారణాల నేపథ్యంలో మృతి చెందిన వారికి మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ నివాళులర్పించారు. మండలంలోని వడమటితండాకు చెందిన భూక్య కైక శనివారం ఆకస్మికంగా మృతి చెందగా అక్కడికి వెళ్లిన రమేష్‌నాయక్ కైక మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా ఆదేరోజు గూడూరు పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన కనకరపు దేవేందర్ అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ రెండు కుటుంబాల వారికి మృతుల అంత్యక్రియలకు తన వంతు సాయంగా కొంత నగదును అందజేసారు. మాజీ ఎంపిపి రమేష్‌నాయక్ వెంట కాంగ్రెస్‌పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వినికిడి యంత్రం అందజేత

గంగారం, ఆగస్టు 31, (ప్రభాతవార్త)



మండలంలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన భూక్య భిక్షపతి వినికిడి లోపంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కోదండరామాలయ కమిటీవారు ఆయనకు తమ వంతు సాయం అందించారు. జంగాలపల్లి గ్రామవాసుల ద్వారా భిక్షపతి పరిస్థితిని తెలుసుకున్న కోమట్లగూడెం కోదండరామాలయ కమిటీ చైర్మన్ సైప సురేష్ వెంటనే స్పందించి భిక్షపతికి వినికిడి యంత్రం అందజేసారు. ఆలయ కమిటీ సభ్యులు దీనిని శనివారం భిక్షపతికి స్వయంగా అందించారు. కార్యక్రమంలో ఇస్లావత్ బాలకృష్ణ, శివరాం, బోడ శంకర్, దేవేందర్, వెంకన్న, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## ఆలయానికి బీరువా బహుకరణ

గంగారం, ఆగస్టు 31, (ప్రభాతవార్త)



మండలంలోని కోమట్లగూడెంలో ఉన్న కోదండరామాలయానికి అదే గ్రామానికి చెందిన తల్లా రంజిత్, రాజకుమారి దంపతులు ఇనుప బీరువాను బహుకరించారు. కోదండరామాలయానికి శనివారం వెళ్లిన ఈ దంపతులు స్వామివారిని దర్శించుకొని రూ.10వేల విలువైన బీరువాను సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా రంజిత్, రాజకుమారి దంపతులను ఆలయ కమిటీ చైర్మన్ సైప సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించగా ఆలయ పూజారి ప్రత్యేక పూజలు జరిపి దంపతులను ఆశీర్వదించారు.

# పాత పెన్షన్ విధానం తెచ్చేవరకు పోరాటం

గూడూరు, ఆగస్టు 31, (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమల్లోకి తెచ్చేంతవరకు తమ ఉద్యమం ఆగదని టిఎస్‌సిపిఎస్ఇయు మండలశాఖ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ అన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న చేపడుతున్న పెన్షన్ విద్రోహ దినాన్ని ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు. పెన్షన్ అనేది భిక్ష కాదని అది ప్రభుత్వ ఉద్యోగి హక్కు అని అన్నారు. రాష్ట్రంలో 1.70లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయులు నూతన పెన్షన్ విధానం (కంట్రిబ్యూటరి పెన్షన్ స్కీం)లో ఉన్నారని, వీరంతా ఉద్యోగ విరమణ తర్వాత ఎలాంటి ప్రయోజనాలు పొందలేరని అన్నారు. ఇటీవల కేంద్ర మంత్రి వర్గం ఆమోదించిన యునైటెడ్ పెన్షన్ స్కీంతో పాటు నేషనల్ పెన్షన్ స్కీం వల్ల కూడా ఉద్యోగులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలకులు ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే పాత పెన్షన్ విధానాన్ని తిరిగి తీసుకొస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వం ఏర్పాటై ఎనిమిది నెలలు కావస్తున్నా ఆ ఊసే ఎత్తడం లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. మండల, జిల్లా కేంద్రాల్లో నిర్వహించే పెన్షన్ విద్రోహదిన ర్యాలీలను జయప్రదం చేయాలని శ్రీనివాస్ కోరారు.

# హాస్టళ్లలో ఆహార నాణ్యతను పాటించాలి

**ఖానాపురం, ఆగస్టు 31, ప్రభాతవార్త**

అంగన్వాడీ సెంటర్లు, ప్రభుత్వ పాఠశాలల హాస్టళ్లు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాల్లో నిర్వాహకులు ఆహారనాణ్యతను పాటించాలని జిల్లా కలెక్టర్ డా.సత్యశారద అన్నారు. శనివారం మండలంలోని అశోక్‌నగర్‌లోని కస్తూర్బా(కేజీవిబీ) స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అందులో ఉన్న అంగన్వాడీ కేంద్రంతో పాటు ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అశోక్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి పిల్లల క్లాస్ రూమ్‌లు, వంటగదిలో ఉన్న కూరగాయలు, ధాన్యం విలువ గదిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు ఇచ్చే ఆహారం నాణ్యత ప్రమాణాలు పరిశీలనకు ఫుడ్ ఇన్స్పెక్టర్‌కు శాంపిల్స్ పంపించాలని ఖానాపురం తహసీల్దార్ కిరణ్‌కుమార్‌కు ఆదేశాలు ఇచ్చారు. అశోక్‌నగర్ ప్రాథమిక పాఠశాల అంగన్వాడీ సెంటర్ తనిఖీలో భాగంగా ఆహార నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో స్కూల్ హెడ్‌మాస్టర్, అంగన్వాడీ టీచర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటీజులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన పిల్లల ఆహార నియమాల పట్టిక(మెను) ప్రదర్శించాలని అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. వర్షాకాలంలో పాఠశాలల ఆవరణంలో ఆట స్థలాల్లో గుంతలు లేకుండా చూసుకోవాలని, నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తపడవలిసిందిగా, స్కూలు యాజమాన్యం పూర్తి బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో కిచెన్ గార్డెన్‌కి సంబంధించిన మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తగు సూచనలు ఇచ్చారు. ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శనలో భాగంగా వర్షానికి గది పైకప్పు ఉరుస్తుందని గుర్తించి, రానున్న రోజుల్లో ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దాని మరమ్మత్తులకు కావలసిన రిపోర్టును తయారు చేసివ్వాల్సిందిగా డిటిడివోను ఆదేశించారు.





## ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ బోనాల కిషన్



**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ(ఆపరేషన్) బోనాల కిషన్ అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు శాఖలో విధులు నిర్వర్తిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న ఎస్సై జి.బాలకిషన్, ఏఎస్సై సారంగపాణి, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ వి.కుమారస్వామిలను అదనపు ఎస్పీ బోనాల కిషన్ ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా అదనపు ఎస్పీ కిషన్ మాట్లాడుతూ..రిటైర్డ్ ఉద్యోగులంతా కుటుంబసభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. అలాగే ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని, ఆర్థిక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్‌లు శ్రీకాంత్, కిరణ్, రత్నం, జిల్లా పోలీసు అధికారుల సంఘం నేత యాదిరెడ్డి, ఉద్యోగ విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి

**మహబూబాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త**

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని హైద్రాబాద్‌లో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తన నివాసంలో వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది అగ్రిగోల్డ్ ద్వారా డబ్బులు కోల్పోయి తీవ్ర ఇబ్బందుల్లో కురుకపోయారని అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందించి అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని సంబందిత వివరాలు తెలుసుకోవాలని సిఐడి ఆఫీసర్‌కు అప్పగించినట్లు తెలిపారు. వారి వెంట ఎన్.బాలమల్లేష్, నల్లబోలు సునితలు ఉన్నారు.



## గణేష్ ఉత్సవం, నిమజ్జనం ప్రశాంతవాతావరణంలో నిర్వహించుకోవాలి



### జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

**మహబూబాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త**

జిల్లాలో గణేష్ ఉత్సవం, నిమజ్జనం ప్రశాంతవాతావరణంలో నిర్వహించేందుకు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశించారు. శనివారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమావేశ మందిరంలో జిల్లా అధనపు కలెక్టర్ లేనిన్ వత్స‌వ్‌టోప్పో, డేవిడ్‌లతో కలసి వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 7న వినాయకచవితిని పురస్కరించుకొని గణేష్ ఉత్సవాల నిర్వహణ కొరకు విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు పోలీస్, విద్యుత్‌శాఖ అనుమతులు తీసుకోవాలన్నారు. నవరాత్రులు కొనసాగే ఉత్సవాల్లో ఎటువంటి అవాంతరాలు వాటిల్లకుండా ఉత్సవ కమిటీ నిర్వహకులు బాధ్యత వహించాలని వాలంటీర్లను నియమించుకోవాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు చెరువులు, కాలువల వద్ద పరిరక్షణకు సిబ్బందికి విధులు కేటాయించాలన్నారు. నిమజ్జనంలో గజ ఈతగాళ్లను మాత్రమే నియమించాలని మత్స్యశాఖ అధికారిని ఆదేశించారు. పోలీస్‌శాఖ క్రేన్ తోనే విగ్రహాలు నిమజ్జనం చేయించాలన్నారు. అగ్నిమాపక, విద్యుత్‌శాఖ అధికారులు అందుబాటులో ఉండాలని, వైద్యశాఖ అధికారులు శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. గణేష్ ఉత్సవాల భద్రతకు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నవరాత్రి ఉత్సవాలను సజావుగా జరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పీ చెన్నయ్య, ఆర్డివోలు నర్సింహారావు, అలివేలు, డిఆర్డిఓ ప్రాజెక్టు అధికారి మధుసూదనరాజు, జెడ్పి సీఈవో నర్మద, హరిప్రసాద్, కిరణ్, బిమ్లనాయక్, సమ్మిరెడ్డి, డియంహెచ్‌వో మురళిధర్, మున్సిపల్ కమిషనర్లు రవీందర్, శాంతికుమార్, వెంకటస్వామి, నరేష్‌రెడ్డి, మదన్‌మోహన్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్‌కుమార్, భద్రకాళి తదితరులు పాల్గొన్నారు.

## గురుకులబాలికల పాఠశాలను తనిఖీచేసిన ఎమ్మెల్యే

**రాయపర్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాలలో స్థానిక ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా హాస్టల్ పరిసరాలైన విద్యార్థినిల టాయిలెట్స్, సానిటేషన్, డార్మటరీ డైనింగ్‌హాల్, స్టోర్ రూమ్, వంటగదిని పరిశీలించారు. అనంతరం తరగతి గదులను తిరిచూసి విద్యార్థినులతో కలిసి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వంటగదిలో విద్యార్థినులకు వడ్డించే భోజనాన్ని పరిశీలించారు. అనంతరం సానిటేషన్‌పట్ల ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు. హాస్టల్‌లో డస్ట్‌బిన్స్ లేవని, పిల్లలకు వైద్యం అందుతుందా అని ఆరాతీశారు. అలాగే సాయంత్రం వడ్డించే భోజనం మధ్యాహ్నం ఎందుకు వండారని ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించారు. పిల్లలకు నాణ్యమైన ఆహారం మెనూ ప్రకారం అందించాలన్నారు. వర్షాకాలం సీజన్‌లో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని హాస్టళ్ సిబ్బందికి తెలియచేశారు. కార్యక్రమంలోస్థానిక కాంగ్రెస్‌పార్టీ నాయకులు, స్థానిక ఎస్ఐ కె.శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

జయశంకర్ భూపాలపల్లి : పలిమెల,మహదేవ్‌పూర్, గోరికొత్తపల్లి
జనగామ : స్టేషన్‌ఘన్‌పూర్, జాఫర్‌ఘడ్, కొడకండ్ల
ములుగు : ములుగు టౌన్, ములుగు రూరల్,వెంకటాపూర్
మహబూబాబాద్ : డోర్నకల్, మహబూబాబాద్ టౌన్,
మహబూబాబాద్ క్రైం, పెద్ద వంగర, తొర్రూరు రూరల్

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

# అమ్మో పరకాల

**-అడుగు తీసి అడుగు వేయలేని ట్రాఫిక్**

**-అడ్డదిడ్డ పార్కింగ్‌తో నానా అవస్థలు**

**-ఒకవైపు తోపుడు బండ్లు... మరొకవైపు రోడ్లపై వ్యాపారం చేసుకునేవారు...!**

**-పార్కింగ్ వాహనాల డ్రైవింగ్ విషయంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టండి**

పరకాల- ప్రభాతవార్త:



పరకాల మున్సిపాలిటీ కేంద్రంలో ప్రతి ఒక్క వాహనదారుడికి పార్కింగ్ పైన పోలీసులు ప్రత్యేక దృష్టితో అవగాహన కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉంది. పట్టణ రోడ్డుపై తిరగాలంటే భయమేసే పరిస్థితులు ప్రధాన కూడలి నుండి 100 మీటర్ల వరకు మాత్రమే ఉంటుంది. ఆ తర్వాత అంతా సవ్యంగానే కొనసాగుతుంది. ఒకవైపు కూరగాయల మార్కెట్ మరొకవైపు హుజురాబాద్ రోడ్డుపై వాహనాలు తోపుడు బండ్లు రోడ్డుపై కూర్చొని వ్యాపారం చేసుకునే వారు వీరికి తోడు వినియోగదారులు వెరసి ఆ రోడ్డంతా చిందర వందరగానే ఉంటుంది. గత పది సంవత్సరాల నుండి ఇది ఇలాగే కొనసాగుతుంది. మున్సిపాలిటీగా మారిన తర్వాత పరిస్థితిలో మార్పు వస్తుందని అందరు అనుకున్నా రాలేదు. పైపెచ్చు వాహనాల సంఖ్య పెరగడంతో భారీ ట్రాఫిక్ జాములు ఇష్టం వచ్చినట్లు వాహనాలను పార్క్ చేయడం ఇలా జరుగుతుంది. వాహనాలను పార్కు చేసే వారిని జరిమానాలతో కాకుండా వారికి అవగాహన కల్పించవలసిన అవసరం ఉంది. మరోవైపు మార్కెట్ రోడ్డు ప్రతి ఇంటి ముందు వాహనాలు పెట్టుకుంటారు. అటు ఇటు వాహనాలు పెట్టుకుంటే 40 ఫీట్ల రోడ్డుకి 20 ఫీట్ల రోడ్డుగా మారిపోతుంది. వచ్చే వారికి పోయే వారికి తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఒక ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీ కేంద్రంలో పోలీసులు వాహనాల పార్కింగ్ డ్రైవింగ్ ఓనర్ లోడింగ్ తదితర అంశాలపై పూర్తిగా అవగాహన కార్యక్రమాన్ని చేపట్టవలసిన అవసరం ఉంది. అందుకు అనుగుణంగా స్థానికంగా ఉన్న స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలి. అన్ని ఆర్గనైజేషన్ల తోడ్పాటుతో కార్యక్రమాలను చేపట్టినట్లయితే రాబోయే పండుగల సీజన్లో మరింత ఇబ్బందులు కలగకుండా ఒక ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్, పార్కింగ్‌ని సెట్ చేసుకొనసడానికి అవకాశం ఉంటుంది. ఈ విషయంలో పోలీసు సిబ్బంది పరకాల మున్సిపాలిటీ సహకారాన్ని తీసుకొని ఒక వారం రోజుల ప్రక్రియను చేపట్టినట్లయితే పూర్తిస్థాయిలో పరకాలలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా వాహనాల పార్కింగ్‌తో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందని పోలీసులు ముందడుగు వేసి చర్యలకు ఉపక్రమించాలని పలువురు వాహనదారులు దుకాణా యాజమానులు కోరుతున్నారు.

# సమన్వయంతో పట్టణాభివృద్ధికి కృషి చేయాలి

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

పరకాల, ఆగస్టు 31, ప్రభాతవార్త



అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి పరకాల పట్టణాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో అధికారులు, కౌన్సిలర్లతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల పట్టణాభివృద్ధికి చెపట్టాల్సిన పనులపై అధికారులతో సమీక్షించారు. పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల సత్వర పరిష్కారానికి కృషిచేస్తూ అభివృద్ధికి కావలసిన నిధుల వివరాలను వివిధ శాఖల అధికారుల నుండి తీసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నూతన అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణ కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. గత సమీక్ష సమావేశంలో చర్చించిన అంశాలపై ప్రగతి నివేదికను అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. అధికారుల బాధ్యతాయుతంగా ప్రజా సమస్యలపై అంకితభావంతో పనిచేసి పరకాల పట్టణ అభివృద్ధికి సహకరించాలన్నారు. పరకాల పట్టణాభివృద్ధికి జెన్కో నుండి రావాల్సిన నిధులపై నివేదిక తయారు చేయాలన్నారు. పట్టణ ప్రగతి స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ 14వ ఆర్థిక సంఘం నిధులు, పనులు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పట్టణ పారిశుద్ధ్య నిర్వహణ కోసం నూతన వాహన కొనుగోలు, అండర్ గ్రౌండ్ పైప్‌లైన్, డ్రైనేజీ వైకుంఠ రథం కోసం ఎస్టిమేట్, తదితర అంశాలపై చర్చించారు. గత పాలకుల అలసత్వం వల్ల ఇక్కడ అభివృద్ధి జరగలేదని పరకాల పట్టణాన్ని నగర స్థాయిలో అభివృద్ధి చేసేందుకు తాను ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతి, ఎల్ఆర్ఎస్ ఎంత శాతం వసూలుకు సంబంధించిన వివరాలను టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లను అడిగి తెలుసుకున్నారు. పట్టణ అభివృద్ధికి యాక్షన్ ప్లానింగ్ ఆఫీసర్లను అడిగి తెలుసుకున్నారు. పట్టణ అభివృద్ధికి యాక్షన్ ప్లాన్‌తో ప్రజల సహకారంతో అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేసిరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అండతో ఇందిరమ్మ రాజ్యంలో పరకాల పట్టణాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తానని తనని ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. గత పాలకుల అలసత్వం వల్ల ఇక్కడ అభివృద్ధి జరగలేదని పరకాల పట్టణాన్ని నగర స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక బద్ధంగా మనమందరం ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కమీషనర్ నరసింహా, కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోటుబుక్కులు పలకల పంపిణి

**-పేద విద్యార్థులకు చేయూతనివ్వాలి**

పరకాల, ఆగస్టు 31, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ప్రోత్సహకాలను అందించి వారి ఎదుగుదలకు తోడ్పడాలని ఆత్మకూర్(గొల్లవాడ) ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండెం రాజు అన్నారు. మా కల్చరల్ అండ్ సోషల్ ఆక్టివిటీస్ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్కులు, పలకలు, పెన్నులు, పెన్సిళ్ల పంపిణి చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు నాగమండి శివప్రసాద్ మాట్లాడుతూ తమ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో చదివే నిరుపేద విద్యార్లుకు నోటుబుక్కులు, పలుకలు, పెన్నులు, పెన్సిల్ అందించి వారి యొక్క విద్యాభివృద్ధికి తోడ్పాడుతున్నామని భవిష్యత్తులో కూడా ఇదే విధంగా తమ సహాయకార్యక్రమాలు కొనసాగిస్తామని అన్నారు. విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని చదువులో మరింత రాణించాలని అన్నారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు, పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ నోట్‌బుక్కులు, పెనునలు, పలకలు, పెన్సిళ్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పుష్పలత, నరసింహస్వామి, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముసుగేసిన మున్సిపాలిటీ... ఇంటింటా విషజ్వరాలు

**-ఫైలేరియా, మలేరియాలకు తోడు డెంగ్యూ**

పరకాల- ప్రభాతవార్త:



పరకాల పట్టణం రకరకాల జ్వరాలతో పీడించబడుతోంది. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వాహణ లోపం కారణంగా చాలా మంది ప్రజలు విషజ్వరాల బారిన పడి ఒళ్లు, ఇల్లు గుల్లచేసుకుంటున్నారు. మురుగు నీటి సమస్యతో పరకాల పట్టణం అతలాకుతలమవుతోంది. పలు వార్డుల్లో పారిశుద్ధ్యం సరిగా లేక దోమలు పెచ్చు పెరిగి పలువురు వ్యాధుల బారిన పడుతున్నారు. ఇప్పటికే మలేరియా, ఫైలేరియా, టైఫాయిడ్‌తో బాధపడుతున్న ప్రజలకు తాజాగా వస్తున్న డెంగ్య జ్వరం వణికిస్తోంది. ప్రభుత్వ వైద్యులు ప్రభుత్వ వైద్యులు కూడా తాజాగా డెంగ్యూ కేసులను గుర్తించడం గమనార్హం.

**-దోమల నియంత్రణ మరిచిపోయారు....**

పట్టణంలోనూ, రూరల్‌లోనూ గ్రామాల్లో దోమల నియంత్రణ ప్రభుత్వ మరిచిపోయిందనే చెప్పాలి. కనీసం బ్లీచింగ్ కూడా చలలేని దుస్థితిలో కొన్ని పంచాయతీలు, పట్టణం ఉన్నాయి. దోమల నియంత్రణ కోసం ఫాగింగ్ యంత్రాలు వాడుతూ మురుగునీటి కాలువల్లో పొగపెట్టేవారు. పట్టణంలో ఎక్కడా కూడా ఫాగింగ్ చేసిన ఊసే లేదు.

**-ఆసుపత్రులు కిటకిట....**

అటు ప్రభుత్వాసుపత్రి ఇటు ప్రైవేటు ఆసుపత్రులు జ్వర పీడితులతో కిటకిటలాడుతున్నాయి. దీంతో కొందరు పేదలు చేసేది లేక అందుబాటులో ఉన్న ఆర్ ఎంపిలు, పీఎంపిలను ఆశ్రయిస్తుండడంతో పేదలు గుల్లవుతున్నారు. ఆయా ఆర్ ఎంపీలు, పిఎంపీలు సరైన అవగాహన లేక ధనార్జనే ధ్యేయంగా పలు రకాల పరీక్షలు రాసి డబ్బులు గుంజుతున్నారు.

**-ప్రధాన మురుగుకాలువ ఎప్పుడు పూర్తవుతుందో...?**

పట్టణంలోని హుజురాబాద్, వెల్లంపల్లి రోడ్డు, భూపాలపల్లి ప్రధాన మురుగు కాలువ పూర్తి కాకపోవడంతో డ్రైన్లు అనుసంధానం జరగక పట్టణమంతా మురుగు నీరు వ్యాపించి తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది.

# ప్రజలే గద్దరన్న వారసులు

ప్రభాతవార్త- బాలసముద్రం:

భారత దేశ పీడిత ప్రజల విముక్తి కోసం తుదివరకు పోరాడిన గద్దర్ అన్నకు నిజమైన వాసులు పీడిత ప్రజలేనని గద్దర్ కుమారుడు గుమ్మడి కిరణ్ అన్నారు. గద్దరన్న విగ్రహ ప్రతిష్టాపన కమిటీ చైర్మన్ కొండ్ర నర్సింగరావు అధ్యక్షతన శనివారం హనుమకొండ జిల్లా కేంద్రం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన గద్దరన్న ప్రథమ వర్ధంతిలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పీడిత ప్రజల విముక్తి కోసం తుదివరకు త్యాగపూర్తి పోరాటం చేసిన గద్దరన్న విగ్రహాలను, స్మృతి కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రజాపాలన కొనసాగిస్తామని చెప్పిన తెలంగాణ ప్రభుత్వంపై ఉందని అన్నారు. గద్దరన్న స్ఫూర్తితో చెట్టు పుట్టతో మమేకమై జీవిస్తున్న ఆదివాసీల రక్షణ కోసం, అణగారిన ప్రజల హక్కుల కోసం ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు సంగిరెడ్డి పృధ్వీరాజ్ మాట్లాడుతూ భారతదేశ ప్రజలను, వారి కష్టాలను అర్థం చేసుకున్న మహానాయకుడు గద్దరన్న అని, పేద ప్రజలకు పెద్ద అండగానున్న గద్దరన్న లేకపోవడం ప్రజ ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. తెలంగాణ నలుమూలల్లో తన ఉద్యమ యాత్ర కొనసాగించిన గద్దర్ అన్న ప్రజలకు ఎక్కడ సమస్యలు ఉంటే అక్కడ ప్రత్యక్షమై దిక్కులేని ప్రజలకు పెద్ద దిక్కుగా నిలిచిన గుండెనిండా, ప్రేమ కలిగిన మహానాయకుడని అన్నారు. గద్దరన్న ప్రతి మాటలో, ప్రతి అడుగులో, ప్రతి పాటలో పీడిత ప్రజల విముక్తి కోసం సందేశముందని అన్నారు. త్యాగానికి ప్రతిరూపమైన గద్దరన్న తన భార్య, బిడ్డ, కొడుకు, గురించి ఆలోచన చేయకుండా ప్రజల కోసమే పని చేసి అమరజీవిగా నిలిచారని అన్నారు. ప్రొఫేసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ పుట్టుక చావు తనది బతుకంతా ప్రజల పక్షాన నిలబడి కలబడి పోరాటం చేసిన గద్దర్ చరిత్రను వివరంగా నమోదు చేసి ఈ ప్రజలకు అందివ్వాలన్నారు. వరంగల్ కేంద్రంగా జరిగిన ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్న గద్దరన్న స్మృతి కోసం భాగంగా వరంగల్‌లో రెండు ఎకరాల్లో గద్దరన్న స్మృతివనం, కమ్యూనిటీహాల్ నిర్మించాలని వరంగల్ జిల్లా ఎమ్మెల్యే, మంత్రులకు విజ్ఞప్తి చేశారు. విముక్త చిరుతల కక్షి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.జిలుకర శ్రీనివాస్, ఆల్‌ఇండియా ఓబీసీ జాక్ నాయకులు సాయిని నరేందర్, సాయిని నరేందర్, నున్న అప్పారావు, తాడిశెట్టి క్రాంతికుమార్, మచ్చ దేవేందర్, బండి మొగిళి పాల్గొన్నారు.